**ఈ 5 సంకేతాలు కనిపిస్తున్నాయా...**

శరీరానికి అత్యంత కీలకమైన ఖనిజ లవణాల్లో మెగ్నీషియం ఒకటి. కండరాల పనితీరు దగ్గర నుంచి శక్తి ఉత్పత్తి వరకు ఎన్నో జీవక్రియల్లో దీని పాత్ర చాలా ముఖ్యం. అయితే, ఇంతటి ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, చాలామందిలో మెగ్నీషియం లోపం కనిపిస్తుండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు 15 నుంచి 20 శాతం జనాభా ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా.

# నిజం చెపుతాం


Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**ఇన్ స్టాగ్రామ్ క్వీన్ అమన్ దీప్ కౌర్ అరెస్ట్**

సోషల్ మీడియాలో 'ఇన్‌స్టాగ్రామ్ క్వీన్'గా, తన విలాసవంతమైన జీవనశైలి కారణంగా 'థార్ వాలీ కానిస్టేబుల్'గా పేరుపొందిన పంజాబ్ మాజీ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ అమన్‌దీప్ కౌర్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. ఇప్పటికే హెరాయిన్ కేసులో పట్టుబడి ఉద్యోగం కోల్పోయిన ఆమె, ఇప్పుడు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయ్యారు.

సూర్యాపేట | మంగళవారం | 27-05-2025 | ఎడిటర్: కాముల్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:81 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...

- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి

## కేటీఆర్‌కు ఏసీబీ షాక్..

- ఫార్ములా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని ఆదేశం
- ఈ నెల 28న విచారణకు రావాలని నోటీసులో వెల్లడి
- ప్రస్తుతం యూకే, అమెరికా పర్యటనలో ఉన్న కేటీఆర్
- తిరిగి వచ్చాక విచారణకు హాజరవుతానని సమాధానం







## పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే మా ధ్యేయం

**దేశ విభజన నాటి నుంచి భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం**

- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది...
- కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ
- దేశాభివృద్ధికే ప్రాధాన్యత
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**మే26,(నిజం చెపుతాం)**

దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారుఇదే పర్యటనలో భాగంగా రూ. 24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు."విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "

## నైరుతి ఆగమనం...

- మహారాష్ట్రకు ఆరెంజ్ అలర్ట్..
- కర్ణాటకలో విద్యాసంస్థలకు సెలవు
- ఏపీ, తెలంగాణలో రానున్న ఐదు రోజులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు




## ముంబయిలో వాన బీభత్సం..


- ముంబైలో భారీ వర్షం, జనజీవనం అస్తవ్యస్తం
- ఆచార్య ఆత్రే చౌక్ మెట్రో స్టేషన్‌లోకి చేరిన వరద నీరు
- మెట్లపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వాననీరు
- స్టేషన్ ప్రాంగణం పూర్తిగా జలమయం




## కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు..

- అందుబాటులో ఉండాలని రేవంత్‌కు అధిష్ఠానం సూచన
- రాహుల్, ఖర్గేతో భేటీ
- గత రాత్రి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ
- జిల్లాల వారీగా పేర్లు ఖరారు.. రాహుల్, ఖర్గే ఆమోదమే తరువాయి!




## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ మృతుల దేహాల అప్పగింతలో జాప్యం..

- మావోయిస్టుల మృతదేహాల కోసం ఐదు రోజులుగా బంధువుల ఎదురుచూపులు
- సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనితకు పౌరహక్కుల నేతల లేఖ

## ఢిల్లీలో వారంలోనే వంద మందికి కొవిడ్ పాజిటివ్

- భారత్‌లో వెయ్యి దాటిన యాక్టివ్ కేసులు
- కేరళలో అత్యధికంగా 430 మందికి, మహారాష్ట్రలో 209 మందికి వైరస్



దేశ రాజధాని ఢిల్లీలో కొవిడ్ మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. వారం రోజుల్లో నగరంలో వందకు పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ వైరస్ మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,009కి చేరినట్లు కేంద్ర కొవిడ్-19 సమాచార నివేదిక వెల్లడించింది.

## ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోంది

- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో శతాబ్దపు ఘోరమైన మోసమని కేటీఆర్ ఆరోపణ
- బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం నిందలు, దండాలు, చందాలని విమర్శ
- కేటీఆర్ సమక్షంలో చేరిన గద్వాల బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసనసభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు



## చంద్రబాబు చేతిలో రేవంత్ రెడ్డి ఒక కీలుబొమ్మ

- చంద్రబాబు, మోదీ కనుసన్నల్లో రేవంత్ పాలన కొనసాగుతోందన్న జగదీశ్ రెడ్డి
- తెలంగాణలో దోపిడీ రాజ్యమేలుతోందని ఆరోపణ
- రాష్ట్ర నదీ జలాలను ఏపీకి దోచిపెడుతున్నారని మండిపాటు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారారని, ప్రధాని మోదీ ఆడించినట్లు ఆడుతున్నారని జగదీశ్ రెడ్డి ఎద్దేవా చేశారు. "కేసుల భయంతో రేవంత్ రెడ్డి మోదీ కాళ్లు మొక్కుతుంటే, మంత్రులు కమీషన్ల కోసం చంద్రబాబుతో పైరవీలు చేసుకుంటున్నారు" అని ఆయన ఆరోపించారు. రాష్ట్ర నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు దోచిపెట్టే కుట్ర జరుగుతోందని, కృష్ణా నది ఇప్పటికే దోపిడీకి గురైందని, బనకచర్ల ద్వారా గోదావరి జలాలను తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణ నీటిని దోచుకుంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. కళ్లెదుటే అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, కేసీఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. పాలన చేతకాకపోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని హితవు పలికారు.



# ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- సి పి.ఐ.మండల కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు.**

డిండి మే 26, నిజంచెపుతాం :డిండి మండలము కామే పల్లి గ్రామము నందు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా గ్రామ శాఖ సమావేశం తోటపల్లి నాగయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా మండల కార్యవర్గ సభ్యులు నూనె వెంకటేశ్వర్లు పాల్గొనడము జరిగింది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజా సమస్యల ష్కారం అయ్యేంతవరకు ప్రజల వైపున నిలబడి పోరాటం నిర్వహించేది కమ్యూనిస్టు పార్టీ నే కమ్యూనిస్టులకు అధికారం ఉన్న ,లేకున్నా , ప్రజల పక్షాన సుదీర్ఘ పోరాటం చేస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న, పార్టీ సిపిఐ అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని తేమశాతం , తరుగు ,లారీలకు వెయిటింగ్ చార్జీలని రైతుల దగ్గర ,ఐకెపి కొనుగోలు కేంద్రాల యజమాన్యం బస్తాకు రెండు,మూడు, కేజీలు తరుగు తిస్తున్నారు. ఆ నిబంధన లేకుండా రైతులకు న్యాయం చేయాలని, దళారీలకు ప్రోత్సహిస్తున్న ,కొనుగోలు కేంద్రాలను భవిష్యత్తులో మనగడ లేకుండా చేయాలని, డిమాండ్ చేశారు.అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇస్తూ ,ఇండ్లు ఇవ్వాలని ,రాజీ వు యువ వికాసం లోనుకు సివిల్ స్కోర్ ను



ఎత్తివేసి ,అర్హులైన వారందరికీ రాజీవ్ వివా వికాస%ూ% లోన్లు మంజూరు చేయాలని, నిర్మాణ రంగం కార్మికులకు, ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ కనీస వేతనం ఇవ్వాలని , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ,జూన్ 10వ తేదీన ఖానాపూర్ లో జరగబోయే సి పి ఐ డిండి మండల 15 వ మహాసభను జయప్రదం చేయాలని ,ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు .. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తోటపల్లి నాగయ్య, సహాయ కార్యదర్శి గ్యార రామస్వామి, మాగాని లక్ష్మయ్య, పిట్టల సైదులు ,రాగం రాధ , వెంకటయ్య , విష్ణు , అలేందర్, తదిరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్

వలిగొండ మే 26 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన నిజం న్యూస్ రిపోర్టర్ కూచిమల్ల నాగేష్ మాతృమూర్తి కూచిమల్ల లక్ష్మమ్మ ఇటీవల హఠాత్మరణం చెందగా విషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సౌజన్యంతో 10,000/- రూపాయలను వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యుల ద్వారా సోమవారం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షులు బాలగోని హనుమంత్ గౌడ్, సభ్యులు బోడిగే సుదర్శన్ గౌడ్, రెబ్బ కుమారస్వామి, బలుగూరి వెంకట్ రెడ్డి, దేశపాక కృష్ణ స్వామి, నీలం నరేందర్, సంగిశెట్టి



విజయ్ కుమార్, దంతూరి నరేష్, మార్క భగవంతు, వీసం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఇంచార్జీ ఎంపీడీవో విజయ్ భాస్కర్

మునుగోడు మే 26 (నిజం న్యూస్): మునుగోడు మండలంలో పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన గుండ్లోరిగూడెం గ్రామంలో నిర్మిస్తున్న పలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించినమునుగోడు ఇంచార్జ్ ఎంపీడీవో విజయ్ భాస్కర్ ఇండ్లు మంజూరై ఇప్పటి వరకు నిర్మాణ పనులు మొదలు పెట్టని లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి త్వరగా ఇంటి నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారులబ్ధిదారులు అడిగిన పలు ప్రశ్నలకు వారి అనుమానాలను నివృత్తి చేశారు.ఇండ్ల డిజైన్ 400 ఎస్ఎఫ్టి తగ్గకుండా 600 (ఎస్ఎఫ్టి) పెరగకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఇప్పటి వరకు బేస్మెంట్ లెవల్ పూర్తి అయిన వారికి విడతల వారిగా ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో బిల్లులు పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో




స్వరూప,గ్రామ సెక్రెటరీ పుష్ప , యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు పాల్గొన్నారు

# స్వర్గీయ దరిపల్లి అనంత రాములుకు ఘన నివాళ్లు





**- వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్**

**- కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: మే 26(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని అనంతరం గ్రామం వద్ద స్వర్గీయ దరిపల్లి అనంత రాములు గారి 4వ వర్ధంతి సందర్భంగా వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అనంతారం గ్రామంలో దరిపల్లి అనంత రాములు గారి చిత్ర పటానికి పూల మాలలతో నివాళులర్పించిన వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ,వాత్సల్య కాలేజీ అఫ్ ఫార్మసీ, వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్,వాత్సల్య కాలేజ్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్,కృషి ఐటిఐ,శ్రీ వాగ్దేవి జూనియర్,ఒకేషనల్ కళాశాల,శ్రీ సాయి కృప డిగ్రీ మరియు పిజి కళాశాల,భువనగిరి, దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్,టెక్నాలజి, ఖమ్మం,వాణి ఐ.టి.ఐ, ఖమ్మం,గౌతమ బుద్ధ మైనారిటీ ఐ.టి.ఐ, ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదలగు కళాశాలల విద్యాసంస్థల ఫౌండర్,తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ మరియు ఖమ్మం జిల్లాలల్లో ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పి లక్షకు పైగా విద్యార్థులను తీర్చి దిద్దారు. ఎందరో విద్యార్థులకు ఉపాధిని కల్పించారు. తమ విద్యాసంస్థలల్లో ఎంతోమంది బోధన, బోధనేతర సిబ్బందికి ఉపాధి ఇచ్చాడు. అంతేకాక,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ గా బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులుగా బిసిల అభ్యున్నతికి యెనలేని సేవ చేశారు. శాలివాహన కుమ్మర్ల ఉమ్మడి రాష్ట్రల అధ్యక్షుడిగా కుమ్మరుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. ఉ మ్మడి రాష్ట్రల ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల మరియు ప్రైవేటు ఐ.టి.ఐల ప్రెసిడెంట్ గా వ్యహరిస్తూ..సమస్యల పరిష్కారం కోసం అహర్నిశీలు కష్టపడి ఎన్నో పనులు పూర్తి చేసినారు. ఇలా చెప్పుకు%శీ%టూపోతే... ఇంకా ఎన్నో, ఎన్నెన్నో.... అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్,వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బీవీ రెడ్డి, వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి సురేష్ , కృషి ఐటీఐ ప్రిన్సిపల్ నామోజి రమేష్, శ్రీ వాగ్దేవి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి,శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకూబ్,వాత్సల్య ఫార్మసీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీధర్ బాబు అధ్యాపకులు వెంకటేష్, సునీల్,శ్యామ్,మోయిన్, రాంబాబు నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ,శంకర్, కల్పన,స్వాపిక,కావ్య మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దరిపల్లి అనంత రాములు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# చల్లూరు లో వైభవోపేతంగా బీరప్ప పండుగ వేడుకలు

**- కళ్యాణ మహొత్సవ వేడుకల్లో పాల్గొన్న బీసీ నేత జూకంటి,వస్పరి సుధాకర్**

రాజపేట,మే 26 (నిజంచెపుతాం) రాజపేట మండలం చల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న బీరప్ప,అక్క మహంకాళి, చౌడాలమ్మ కళ్యాణ మహొత్సవం సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. కళ్యాణ మహొత్సవానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, కురుమ సంఘం రాజపేట మండల అధ్యక్షుడు వస్పరి సుధాకర్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కవిడే మహేందర్, సీనియర్ జర్నలిస్టు మీస వెంకటేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు కురుమ సంఘం నాయకులు చెట్కూరి



కుమార్,మీస బాల మల్లయ్య, బింగి కర్ణాకర్, దిడ్డిగా రమేష్,కురుమ కుల పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం,మే26,(నిజం చెపు తాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని చిల్లాపురం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ యొక్క చెక్కులు సూర యాదమ్మ,మెరుగు వెంకన్న,చక్రపాణి,మేకల లక్ష్మయ్య,లకు ఇవ్వనైనది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ్మ,మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం,వారి అభివృద్ధి కొరకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి పాలన సాగిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు జంగయ్య,పర్సగోని నరసింహ్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపెల్లి రాజు,మేకల వెంకటయ్య,బండి యాదయ్య,లింగంపెల్లి రవి,జలంధర్,వెంకటేష్,మేకల చంద్రయ్య,తదితరులు,పాల్గొన్నారు.





# సహజ సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించాలి: మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ

మునుగోడు మే 26 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని సోమవారం రైతు వేదికలో సహజ ఎరువులు వేసి పంటలు వేసే విధానంపై రైతులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతులకు ఆహాగాహన సమావేశంపై మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ మాట్లాడుతూ పంట మార్పిడి ద్వారా సహజ ఎరువులు వేసి సారవంతమైన భూమిని డెవలప్ చేసుకుని పంట ఖర్చు తగ్గించుకొని దిగుబడి పెంచుకునే ప్రయత్నం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నరసింహ గౌడ్, యాదగిరి, నిఖిల్ మునుగోడు మండల రైతులు నరసింహారెడ్డి, జక్కల వెంకటేష్, మల్లయాదయ్య, నరసింహ, యాదయ్య, ఎఫ్. పి. ఓ. సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...



# మండల 15వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

మునుగోడు మే 26 (నిజం న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ మునుగోడు మండల 15వ మహాసభ కరపత్రం కొంపెల్లి గ్రామంలో ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం మాట్లాడుతూ కష్టజీవుల అండ ఎర్రజెండా ఉంటుందని ప్రభుత్వాలు మారిన పేదవాడి బతుకు మారలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వం ఇచ్చే పథకాలను గ్రామాల వారీగా అధికారులు వివక్ష చూపకుండా సరైన పేదవాడికి అందే విధంగా కృషి చేయాలని ఈనెల 29వ తేదీన సింగారం గ్రామంలో జరిగే సిపిఐ మునుగోడు మండల 15 వ. మహాసభ ను జయప్రదం చేయాలని మహాసభలో మండలానికి సంబంధించిన సమస్యలపై పార్టీ నిర్ణయాలు తీసుకొని అమలు చేసే విధంగా ఈ మహాసభ కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలుగూరి నరసింహ, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి



చలపతి, బిలాలు, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునుతల రమేష్, కొంపెల్లి గ్రామ శాఖ కార్యదర్శి వంకంటి వెంకటేశ్వరరావు, ముగుదాల యాదయ్య, మాజీ సింగిల్ విండో మాజీ ఉపాధ్యక్షుడు డోకూరు మల్లారెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి శివయ్య తదితరులు పాల్గొన్నారు...

# తెలంగాణ బీసీ రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ్మా జన్మదినం

**- బాల బాలికలకు నోట్ బుక్స్,పండ్లు పంపిణీ**

సంస్థాన్ నారాయణపురం,మే 26,(నిజం చెపుతాం):జిల్లా యువజన,క్రీడల శాఖ,స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ్మ ,జన్మదిన సందర్భంగా శిక్షణ శిబిరంలో పాల్గొన్న బాల బాలికలకు నోటు పుస్తకాలను,పండ్లను పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో గణం నరసింహ,సిలివేరూ సైదులు,మల్లేష్ గణేష్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.అదేవిధంగా పదవ తరగతిలో,పాలిసెట్లో 1441 ర్యాంక్ పొంది ఉత్తమ ప్రతిభ




కనబరిచిన ఏలే అశోక్,కుమార్తె అంజలిను గణం నరసింహ,అభినందించడం జరిగినది.

# ఉచిత కంటి వైద్య శిబిరం..

మోటకొండూరు: మే 26(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని చందపల్లి, వర్టూరు,మాటూరు గ్రామాలలో సోమవారం శరత్ మ్యాక్స్ మెన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య,లావణ్య మాట్లాడుతూ...గ్రామంలో ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భవాని,వంశీ,కల్పన,వెంకటరావు పంచాయతీ కార్యదర్శులు భవాని,సాయి కుమార్,రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం...

మోటకొండూరు: మే 26(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని చందపల్లి, వర్టూరు,మాటూరు గ్రామాలలో సోమవారం శరత్ మ్యాక్స్ మెన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమూల్య,లావణ్య మాట్లాడుతూ...గ్రామంలో ప్రతి ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భవాని,వంశీ,కల్పన,వెంకటరావు పంచాయతీ కార్యదర్శులు భవాని,సాయి కుమార్,రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెంచికల్ దిన్న పాఠశాలలో బడిబాట కార్యక్రమం

**- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి**

నేరేడుచర్ల, మే 26/నిజం చెపుతాం న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్ కోరారు. బాడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పెంచికల్ దిన్న పాఠశాలలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు, సమభావన సంఘాలు, అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు.



# సంస్థాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ కమిటీకి నామినేషన్ వేసిన మహమ్మద్ అక్బర్ అలీ,ఏపూరి సతీష్

సంస్థాన్ నారాయణపురం,మే26,(నిజం చెపుతాం):అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,సూచనల మేరకు కాంగ్రెస్ సంస్థ గత నిర్మాణానికి మండల అధ్యక్షుల ను ఎన్నుకోవడానికి చౌటుప్పల్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ ఇంచార్చ్ లు డాక్టర్ పులి అనిల్,జిల్లా అధ్యక్షులు అందేం సంజీవ రెడ్డి,కలిసి నామినేషన్ పత్రాలను స్వీకరించారు.సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్ష స్థానానికి సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ,మాజీ అధ్యక్షులు ఏపూరి సతీష్ వేరువేరుగా నామినేషన్ వేశారు.ప్రజా సమస్యలపై గత బారసా,బీజేపీ పాలనలో ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేశామని,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం రావడానికి నిరంతరం అహర్నిశలు కృషి చేశామని తెలియజేశారు.కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నామని,పార్టీకి కష్టకాలంలో వెన్నుదాన్నుగా నిలిచి కార్యకర్తలను కాపాడుకొన్నామని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాలను అమలు చేస్తూనే స్థానిక సమస్యలపై ఉద్యమాలు చేశామని అన్నారు.ముఖ్యంగా ఎమ్మెల్యే,ఎంపీ ఎన్నికలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,గెలుపుకు చామల కిరణ్ కుమార్ రెడ్డి,గెలుపుకు అహోర్నిశలు పనిచేశామని గత 20 యేండ్లుగా బూత్ స్థాయి నుండి కార్యకర్తలుగా పనిచేసి సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ,సొసైటీ ఎన్నికల పార్టీ నుండి పోటీ చేసిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేశామని అన్నారు.పార్టీ ఇచ్చిన అవకాశాలను అందిపుచుకుని పార్టీలో నాయకత్వన్ని ఐక్యపరచి పార్టీని ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు.మళ్ళీ అవకాశం ఇస్తే ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజలకు అందేవిదంగా పనిచేస్తామని అన్నారు.పార్టీని నమ్ముకుని పనిచేసిన నాయకులకు





అవకాశం కల్పిస్తామని టీపీసీసీ ఇంచార్జ్ లు తెలుపదం సంతోషం వ్యక్తం చేసారు.మండల కమిటీ ఎన్నిక ఎవ్వరి సిపర్సులు ఉండవని,పార్టీకి చేసిన పనితిరు పరిగణలోకి తీసుకుంటారని అన్నారు.మొదట ఏకగ్రీవం చేయుటకు అవకాశం కోరగా పోటీలో పలువురు సిద్ధం కావడం చర్చనీయం అయింది.పోటీలో వచ్చిన నామినేషన్ లను టీపీసీసీ కి సమర్పించుతామని కొద్దీ రోజులోనే నూతన అధ్యక్షులను ప్రకటిస్తామని అన్నారు.టీపీసీసీ నిర్ణయమే తుది నిర్ణయం అని ఎవరైనా పార్టీకి వ్యతిరేకంగా బహిరంగంగా చర్చ చేయరాధన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా వద్ద అగ్నిప్రమాదం

మే 26 పాలకవీడు నిజం చెపుతాం న్యూస్ పాలక వీడు మండల పరిధిలో జాన్పహడ్ దర్గాలో బారీ అగ్ని ప్రమాదం జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం దర్గా(గుడి) సమీపంలోని వ్యాపారులు అబ్దుల్ రహమాన్, బాషా, సైదా లకు చెందిన 3షాపులు సోమవారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో జరిగిన షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలి బూడిదయ్యాయి . కాగా ఒక్కో వ్యాపారికి రూ.3 లక్షలు నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. ప్రతి రోజు లాగే వ్యాపార సమయం ముగిశాక నిద్రించామని తెల్లవారుజామున నాలుగు గంటలకు అనూహ్యంగా మంటలు చుట్టుపట్టి తమ షాపులు దగ్ధముయాయని దీంతో తాము రోడ్డున పడ్డామని ఎలాంటి పొరపాటు చేయకపోయినా శిక్ష అనుభవిస్తున్నామని అందువల్ల జిల్లా మంత్రి స్పందించి తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం



అందించి తమను ఆదుకోవాలని ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు తమ ధైన్యస్థితిని గమనించి ఆదుకోవాలని కోరుతున్నారు

# పద్మశాలి సంఘం అధ్యక్షుడుకి ఘన సన్మానం

హుజూర్ నగర్ మే 26 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బొడ్డు గోవిందరావు ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బొడ్డు గోవిందరావు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులుగా పనిచేస్తూ సమర్థవంతమైన నాయకుడు గుర్తింపు పొందారున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవపట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లుపట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, కర్నే కృష్ణ, 14 వ వార్డు ఇంచార్జ్ బండి నాగేశ్వరరావు శెట్టి



శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మాచారి, శిఖిలం బట్ల మధు, కీత సుధాకర్ చిలక రాజు సైదులు జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు నరేష్ కుటుంబానికి అన్నం కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయం...

తుర్కపల్లి,మే 26(నిజం చెపుతాం) :మండలంలోని ఇబ్రాహీంపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన మర్యాల నరేష్ కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన అన్నం కుటుంబ సభ్యులు ఆదివారం 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.మృతుని పిల్లల చదువుల అవసరార్ధం,వారి కుటుంబ ఆర్థిక పరిస్థితికి తోడుగా అన్నం కిషన్ రెడ్డి, అన్నం మహిపాల్ రెడ్డి,అన్నం ఇంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి,బాల్ రెడ్డి,అన్నం పుష్పమ్మ,అన్నం అరుణ్ లు 20వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అన్నం శ్రీనివాస్ రెడ్డి,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,అన్నం రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి మెమో పోయినది

**- దొరికిన వారు సమాచారం ఇవ్వగలరు**

గరిడేపల్లి మే 26 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం శీతల తండా కు చెందిన గుగులోతు అంజి తండ్రి కోట్యా గ్రామం శీతలతండా మండలం గరిడేపల్లి జిల్లా సూర్యపేట కు చెందిన 10వ తరగతి మెమో తమ యొక్క ద్విచక్ర వాహనం ట్యాంకు కవర్లో పెట్టుకొని గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వస్తుండగా మార్గమధ్యలో జారిపోయినది. కావున ఎవరైనా దొరికితే సమాచారం ఇవ్వగలరు. మెమోను ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఉంటుంది. అని విద్యార్థి తెలిపినాడు. సెల్: 9515402472

# చలో హైదరాబాద్ జర్నలిస్ట్ రజతోత్సవం సభ ను విజయవంతం చేయాలి



**- ఆలేరు లో రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన**
**- యాదాద్రి జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ.**

ఆలేరు మే 26 (నిజం చెపుతాం)తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (టి.జే.ఎఫ్) 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ సభను మే 31 తేదీన నెక్లెస్ రోడ్లోని జలవిహార్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసుకున్నామని,ఈ రజతోత్సవ సభను విజయవంతం చేయవలసిందిగా జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్ కోరారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జూకంటి అనిల్ మరియు దుడుక రామకృష్ణ లు మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆ నాటి సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని నలు మూలల నుండి జర్నలిస్టులంతా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం అని,ఆనాడు ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం నేడు 25 సంవత్సరాలు కావస్తుండగా అల్లం నారాయణ నాయకత్వంలో తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ రజతోత్సవ సభను హైదరాబాద్ జలవిహార్ ఆడిటోరియంలో మే 31 2025న ఉదయం 10 గంటలకు సభలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల గౌరవ అధ్యక్షులు జూల శ్రీధర్,ఆలేరు మండల అధ్యక్షుడు గుండు మహేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ అరె భానుప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి దడిగే రమేష్,సీనియర్ జర్నలిస్టులు దూడల సాగర్ గౌడ్,సిరిగిరి స్వామి,మల్లిగారి శ్రీనివాస్,సీస సాయిరాం,చింతకింది వెంకటేష్,గుండు మధుసూదన్,అరె సాయి గౌడ్,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యకు 10శాతం నిధులు కేటాయించాలి

**- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి.**
**- ప్రైవేటు విద్యాసంస్థల చేస్తున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి.**
**- మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి.**



నేరేడుచర్ల, మే 26/ నిజం చెపుతాం న్యూస్:కేంద్ర ప్రభుత్వం ప్రతిసారి ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తూ 10 శాతం నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు కోసం రూ. 5వేల కోట్లు ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కేసం చేపట్టిన తెలంగాణ పౌర స్పంధన ప్రచార జాత సోమవారం నేరేడుచర్లకు చేరిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ చదువుల్లో మార్పులు రావాలని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో, కళాశాలలో, యూనివర్సిటీలో చదువుకోవాలనే లక్ష్యంతో తెలంగాణ పౌర సదన వేదిక పని చేస్తుందన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలు చేస్తున్న ప్రచారలతో విద్యార్థులు తల్లిదండ్రులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని తెలిపారు. మద్య తరగతి కుటుంబాలు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించలేక ప్రైవేటు పాఠశాలలో చేర్పించి అప్పులు పాలవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి చైర్మన్గా మరో ముగ్గురు సభ్యులను నియమిస్తూ తెలంగాణ విద్య కమీషన్ను ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమీషన్ 2023 ఫిబ్రవరి 2025లో పాఠశాలలో తీసుకురావాల్సిన మార్పులు గురించి 21 పేజీల రిపోర్టును ప్రభుత్వానికి అందజేసిందన్నారు. కాని ఇంత వరకు ఆ నిబంధనలు అమలు కాలేదన్నారు. బడి ఈడు పిల్లల సంఖ్య ఆధారంగా గ్రామీణ ప్రాంతంలో పాఠశాలన్ని రీ ఆర్గనైజింగ్ చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని కోరారు. పట్టణాలు వేగంగా పెరుగుతున్నందున దానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల సంఖ్య కూడా పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 6300 పాఠశాలలో కేవలం 20 మంది లోపు విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 2004 నుండి ఎయిడెడ్ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ నియామకాలపై ప్రభుత్వం నిషేదం విధించటం వలన కొన్ని పాఠశాలలు మూతపడ్డాయి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు ఏర్పాటు చేయాలని, ధార్మిక సంస్థలు ఏర్పాటు చేసిన ఎయిడెడ్ పాఠశాలల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోని ప్రభుత్వ పాఠశాలలుగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని, ఉన్నోడి పిల్లలైనా, లేనోడి పిల్లలైనా ఒకే బడిలో చదువుకునే మార్పు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పంధన వేదిక జిల్లా, నియోజకవర్గ అధ్యక్షులు దనమూర్తి, బిక్షపతి, నాయకులు సుంకరి క్రాంతికుమార్, అనీల్ కూమార్, మంగ, సాంబయ్య, మర్రి నాగేశ్వరరావు, జిలకర రామస్వామి, అక్కయ్యబాబు, శ్రీనయ్య, రవీందర్ రెడ్డి, నర్సింహారావు, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కుల దివంగత కుటుంబాలకు జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకుల పరామర్శించారు





హుజూర్ నగర్ మే 26 నిజం చెపుతాం న్యూస్ గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు పడి మరణించిన దివంగత నర్సింగ్ ధన మూర్తి గౌడ్ మరియు ఆరోగ్య కారణాల చేత మరణించిన దివంగత శ్రీ యరగాని గురవయ్య గౌడ్ కుటుంబానికి పరామర్శించిన జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు బెల్లంకొండ రామమూర్తి గౌడప్రధాన కార్యదర్శి గౌరవనీయులుశ్రీ చిత్తలూరి యాదగిరి గౌడ్ అసోసియేట్ అధ్యక్షుడు గౌరవనీయులు బెల్లంకొండ రామచందర్ గౌడ్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌరవనీయులు ఏలుగురి కిరణ్ గౌడ్ గౌరవ అధ్యక్షుడు గౌరవనీయులు లికాంపాటి రాధ క్రిష్ణ గౌడ్ మరియు నియోజక వర్గ గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా ఇతరగౌరవ పెద్దలు,నియోజకవర్గ పెద్దలు. గౌడ్ ఉద్యోగ సంక్షేమ సంఘం వారి నుండి 10000/ మరియు ఆర్వీ హాస్పిటల్ సూర్యాపేట వారి నుంచి 10000/- తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు పడి మరణించిన కుటుంబానికి అందించటం జరిగినది ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారులి

# పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు





**- ఆలయ కమిటీ సభ్యులను సన్మానించిన పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 26 ( నిజం చెపుతాం )పంచవటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన మనిరాం(మీసాల )నాయక్ ను సన్మానించిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పంచవటి కాలనీలో సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ ఎన్నికలు విజయవంతం మణిరాం నాయక్, వంగ శ్రీనివాస్ రెడ్డి విజయం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ పంచవటి కాలనీలో ఆదివారం ఉదయం పంచవటి కాలనీ సంక్షేమ సంఘం శ్రీ శ్రీ శ్రీ పంచవటి విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి. ఈ ఎన్నికలలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మణిరాం నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా దొండపాటి ఆంజనేయులు, కోశాధికారిగా నరేంద్ర బాధ్యతలు చేపట్టారు. ఆలయ కమిటీ ఎన్నికల్లో వంగ శ్రీనివాస్ రెడ్డి టి.ముక్తేశ్వర్ రెడ్డి ఉమ్మడి అధ్యక్షులుగా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా విద్యాధర శర్మ, కోశాధికారిగా వాసుదేవ మూర్తి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి నూతనంగా ఎన్నికైన కాలనీ ఆలయ కమిటీ నాయకులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ"స్థానిక అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతోపాటు కాలనీ సంఘాల పాత్ర ఎంతో కీలకం. ఈ నాయకులు అందరికీ ప్రజల భరోసా నివ్వాలని ఆకాంక్షిస్తున్నాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. నూతన నాయకత్వాన్ని అందరూ అభినందించారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని అధికారులకు వినతిపత్రం అందజేత

కోదాడ,మే 25(నిజం చెపుతాం) కోదాడ తమ్మరబండపాలెం ఎస్సీ కాలనీ వాసులకు గత 35 సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 446/62/3 గల భూమిని ఇందిరమ్మ ఇండ్ల కోసం పేదలకు ఇవ్వటం జరిగింది. ఇచ్చిన స్థలాలలో పేదలు ఇల్లు కట్టుకోగా మిగిలిన సుమారు ఎకరం స్థలాన్ని కాలినివాసులు వేరు వేరు అవసరాలకు వాడుకోవడం జరుగుతుంది. అట్టి స్థలాన్ని గతంలో అమ్మిన వ్యక్తులు ఈ స్థలం మాది అంటూ కాలనీవాసులపై కేసు పెట్టి పోలీసు వారి సహకారంతో జెసిబి తీసుకువచ్చి దానిలో ఉన్న చెట్లు మరియు పెంటదిబ్బలను తీసివేయడం జరిగింది. అట్టి భూమిని సర్వే చేయమని అక్షర కాపీ చూపించారు ఆ యొక్క భూమి గవర్నమెంట్ వారిది దానిని సర్వే చేయమని ఏ ప్రకారం చెప్పారు. దీనిపై ఎస్సీ కాలనీ వాసులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కోరారు



# శ్రీ కమరతి దేవి బీరప్ప స్వామి కళ్యాణం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 26(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం శంకరంపేట్(అ)మండలంలోని ఉత్తులూరి గ్రామంలో శ్రీ కామరతీ దేవి బీరప్ప స్వామి వారి కళ్యాణానికి హాజరై ఆ దేవతమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి గారు, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రమేష్, ఉత్తలూరి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, నాయకులు భూత్కూరి సుభాష్, గ్రామ పార్టీ అధ్యక్షులు దుర్గేష్, యువ నాయకులు వేణుగోడు, రాజేష్ గౌడ్, రాజు, మల్లేశం, పెద్ద సాయిలు, దేవయ్య, గంగారాం, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 27న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభ: ఓమయ్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):-ఈ నెల 27న నిజామాబాద్ లో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని సమితి జిల్లా భాద్యుడు వై. ఓమయ్య తెలిపారు. జనగణనలో కులగణన చేయాలని, బీసీల దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలని, రాజకీయంగా, ఉద్యోగాల్లో దామాషా ప్రకారం అవకాశాలు కల్పించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని తదితర డిమాండ్లతో మహాసభ జరుపుతున్నామన్నారు.

# మల్లాపూర్ డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన







**- 12 లక్షలతో నాచారంలో రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**- 51 లక్షలతో, ఓల్డ్ మల్లాపూర్ బీసీ ఏరియా లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన.**

**- రామంతపూర్ బాలకృష్ణ నగర్ కాలనీ అభివృద్ధి రోడ్డును అడ్డుకోవద్దు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మే 26 (నిజం చెపుతాం) సోమవారం ఉదయము మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ బీసీ ఏరియాలో 51 లక్ష రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులను ప్రారంభించారు.. 12 లక్షల రూపాయలతో నాచారం బాబా నగర్ కాలనీలోని రజక స్మశాన వాటికలో బర్నింగ్ ప్లాట్ ఫామ్ స్నానపు గదులు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జిహెచ్ఎంసి డి ఈ రూప ఏ ఈ స్రవంతి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి చంద్రశేఖర్ ఓల్డ్ మల్లాపూర్ వాసులు నాచారం రజక సంఘం సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు, అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో బాబా నగర్ దుర్గా నగర్ హనుమాన్ నగర్ కాలనీలలో హిందూ ముస్లిం స్మశాన వాటిక సమస్యలపై అంబేద్కర్ భవనం నిర్మాణం కొరకు కాలనీలలో రోడ్లు అభివృద్ధి కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమంలో పొన్నల మహేందర్ జెర్రిపోతుల భాస్కర్ భూపతి అశోక్ కందుల రాజు దేవకుమార్ మూర్తి ఎండి నయీమ్ జబ్బర్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఇట్టి సమస్యలపై త్వరలో పరిష్కరిస్తానని ఇవ్వడం జరిగింది, బాలకృష్ణ నగర్ లో కాలనీవాసులు అధికారుల చుట్టూ తిరిగి సాంక్షన్ చేయించుకున్నటువంటి డ్రైనేజీ లైను రాజకీయ అహంకారంతో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయినా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి టిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కాలనీవాసులు సమస్యను వివరించారు, స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి జిఎం సంతోష్ కి పిలిచి ఎక్కడైతే సాంక్షన్ అయిందో అక్కడ వెంటనే పని పూర్తి చేయాలని హెచ్చరించారు అభివృద్ధిని అడ్డుకునే హక్కు ఎవరికి లేదని ప్రజలు ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు అభివృద్ధిని అడ్డుకోవడం కరెక్ట్ కాదని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు అభివృద్ధిని అడ్డుకుంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలు సమాధానం చెబుతారని ఈ మేరకు జలమండలి జిఎం సంతోష్ కు వెంటనే ప్రారంభించాలని ఉప్పల్ ఎమ్మెల్యే హెచ్చరించారు



# నిజామాబాద్ నగర పద్మశాలీ సంఘం నూతన కార్యావర్గమిదే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):- హెూరాహెూరీగా సాగిన నిజామాబాద్ నగర పద్మశాలీ సంఘం ఎన్నికల్లో విజేతలను ఎన్నికల అధికారి ప్రకటించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్యానెల్ నుంచి అధ్యక్షుడిగా పెంట దత్తాద్రి (123 ఓట్ల మెజారిటీ), ప్రధాన కార్యదర్శిగా చౌకి భూమేశ్వర్, కోశాధికారిగా మోర సాయిలు విజయం సాధించారు. ఉపాధ్యక్షులుగా మురళి, దుబ్బరాజం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా అవధూత రాములు, సుభాష్, బూస రవి గెలుపొందారు.

# నగర పద్మశాలి అధ్యక్షులుగా పెంటం దత్తాత్రి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):-నగర పద్మశాలి ఎన్నికలలో కొండా లక్ష్మణ్ బాపూజీ అభివృద్ధి కమిటీ ప్యానెల్ చక్రం గుర్తు సభ్యులు గెలుపొందారు. అధ్యక్షులుగా పెంటం దత్తాత్రి 123 ఓట్ల అధిక్యంలో గెలుపొదగా, ప్రధాన కార్యదర్శిగా చౌటి భూమేశ్వర్ 26 ఓట్ల అధిక్యంలో, కోశాధికారిగా మోర సాయిలు 177 ఓట్ల అధిక్యంతో, ఉపాధ్యక్షులుగా కన్న దుబ్బరాజం, బాగుల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా బూస రవి, ఏనుగందుల సుభాష్, ప్రచార కార్యదర్శిగా బూస శ్రీనివాస్ గెలుపొందారు.

# రామంతపూర్ గుడ్డే బార్ లో స్నేహితుల మధ్యన గొడవ అడ్డుకున్న వ్యక్తి హత్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మే 26 (నిజం చెపుతాం) ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ గుడ్డే బార్ లో సుమారు 10:30 గంటల సమయంలో మృతుడు పవన్ కుమార్ అతని స్నేహితుడు రిషికేష్ నానితో కలిసి మద్యం సేవిస్తుండగా పటేల్ నగర్ అంబర్పేట్ కు చెందిన లింగనోళ్ల శ్రావణ్ కుమార్ గౌడ్ వయస్సు 26 సంవత్సరాలు అనే వ్యక్తి పక్క టేబుల్ పై ఉన్న హరికృష్ణ అనే వ్యక్తితో గొడవపడి హరికృష్ణను బీరుసీసాలతో కొడుతుంటే అడ్డుకోబోయిన పవన్ కుమారును లింగనోళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్ పవన్ కుమార్ ను గొడవ ఆపుతున్నాడని ఉద్దేశంతో బీరు బాటిల్ తో పవన్ కుమార్ ను ఎడమ కనత పై గట్టిగా కొట్టగా పవన్ కుమార్ కింద పడి అక్కడే మృతి చెందాడు, ఈ గొడవలో హరికృష్ణ కూడా బలమైన గాయాలు అయ్యాయి గుడ్డే బార్ లో ఇంత గొడవ జరుగుతున్న గుడ్డే బార్ యాజమాన్యం వారు సరైన సమయంలో స్పందించకపోవడం ఇట్టి గొడవను నివారించడం లేకపోవడం వల్ల పవన్ కుమార్ మృతి చెందాడని మృతుని తండ్రి కుమ్మరి భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లింగనోళ్ల శ్రవణ్ కుమార్ గౌడ్, యాజమాన్యం పైన ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము గాంధీ ఆసుపత్రికి తరలించినట్లుగా పోలీసులుతెలిపారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 26(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజకవర్గంసిర్గాపూర్ మండల పరిధిలోని1.ముభారక్ పూర్ గ్రామానికి చెందిన పందరి గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 37 వేయిల రూపాయలు
2. బొక్కస్ గావ్ గ్రామానికి చెందిన బాల్ రెడ్డి గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 21 వేయిల రూపాయలు
3. అంతర్ గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ భూలి బాయి గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 17 వేయిల రూపాయలు
4. గౌడ్ గామా గ్రామానికి చెందిన మేత్రి సంగీత గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 24 వేయిల రూపాయలు
నిజాంపేట్ మండల పరిధిలోని
1. మునిగే పల్లి గ్రామానికి చెందిన పుట్టి నాగవ్వ గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 22000 వేయిల రూపాయలు
2. మునిగే పల్లి గ్రామానికి చెందిన భాను గౌడ్ గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 18500 వేయిల రూపాయలు
మనూర్ మండల పరిధిలోని
1.పూల్ కుర్తి గ్రామానికి చెందిన తెనుగు విమల గారి సీఎంఆర్ఎఫ్ చెక్కు 51000 వేయిల రూపాయల చెక్కులను



లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే గారి స్థానిక నివాస గృహంలో అందించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
ఈ కార్యక్రమంలో వారితోపాటు రమేష్ చౌహాన్, జ్ఞానేశ్వర్ పాటిల్ సొసైటీ డైరెక్టర్, విష్ణువర్ధన్ రెడ్డి,జింకల వెంకటేష్, మిస్కిన్ పాటెల్,జింకల రమేష్, అక్బర్,జైరాజ్,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా ఒడ్డేర సంఘం కార్యవర్గం ఎన్నిక

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):–నిజామాబాద్ జిల్లా వడ్డెర సంఘం జిల్లా నూతన అధ్యక్షులుగా ర్యాపని నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా బత్తుల శంకర్ ను ఎన్నిక చేసినట్లు వడ్డెర జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఈరోజు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్ నగర్ కు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ర్యాపని నర్సింహులు మల్కాపూర్ గ్రామానికి చెందిన బత్తుల శంకర్ ను అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు దండి వెంకట్ తెలిపారు.



# ఘనంగా జాతీయ 108 పైలట్ దినోత్సవం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):–జాతీయ పైలట్ దినోత్సవం మే 26 సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల 108 కార్యాలయం లో ప్రాజెక్ట్ మేనేజర్ జనార్దన్ మరియు ఈఎంఈ అఖిల్ ఆధ్వర్యంలో 108 అంబులెన్సు పైలట్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ జనార్దన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులను గమ్యం చేర్చడంలో 108 పైలట్ ల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. అలాగే పైలట్ లు మీ కుటుంబాలను మరియు పెషేంట్ లను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా అంబులెన్సు లను నడపాలని సూచించారు.




# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి: కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):–ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అదనపు కలెక్టర్ అంకిత్ అర్జీలను స్వీకరించారు. అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.



# ఈ నెల 30న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):–పెన్షనర్స్ అండ్ మల్లు స్వరాజ్యం ట్రస్ట్ సంయుక్తంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహన్రావు తెలిపారు. లంగ్స్, బ్రెస్ట్, గర్భాశయ, తదితర క్యాన్సర్ లక్షణాలు గుర్తించేందుకు ఈ టెస్టు ఉపయోగపడతాయన్నారు.




# టీయూసీఐ ఆహ్వాన సంఘం కరపత్రాల ఆవిష్కరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26 (నిజం చెపుతాం):–ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను టీయూసీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్లోని కోటగల్లిలో ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ.. వచ్చే నెల 21, 22న జిల్లా కేంద్రంలో టీయూసీఐ రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈ మహాసభలకు జాతీయ నేతలు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వివిధ జిల్లాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు.




# బోల్తా ఐచర్ వ్యాన్..

ఇచ్చోడ మే 26,(నిజం చెపుతాం న్యూస్): ఇచ్చోడ మండల కేంద్ర లోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో తెల్లవారుజామున ప్రమాదస్తు కాలువలో బోల్తా పడింది. గోదాం నుంచి ఐచర్ వ్యాన్ రోడ్డుపై వస్తుండగా కాల్వర్టు పై ఉన్న మట్టి కులడంతో ప్రమాదం జరిగింది. ఐచర్ లో మాక్కలు ఉన్నాయాని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ ప్రమాదం నుంచి చౌక్యంగా బయటపడ్డాడు.



# చిత్తడి చిత్తడిగా మారిన ఇచ్చోడ బస్టాండ్ ..

ఇచ్చోడ మే 26,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చినుకు పడితే చాలు చిత్తడి చిత్తడిగా మారి నీరు నిలుస్తుంది. ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఐదు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి బస్టాండ్ ఆవరణలో వర్షం నీటితో నిండిపోయింది. దీంతో ప్రయాణికులు, బస్సు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. రానున్న వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రత కనుంది, కాబట్టి ఆర్టీసీ అధికారు లు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ఇచ్చోడ మండల స్థానికులు కోరుతున్నారు.



# ఇచ్చోడ లో ఈ రోజే రోడ్డు వేయండి.

ఇచ్చోడ మే 26,(నిజం చెపుతం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ ఎంఎల్ఏ అనిల్ జాదవ్ సోమవారం ఆకస్మికంగా పర్యటించారు.ప్రధాన కూడల్ల వద్ద రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలిగించి,తాత్కాలిక మొరం రొడ్డును ఈ రోజే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇచ్చోడ లో ఉన్న అన్ని కలోనీల్లో పర్యటించారు. సమస్యలుంటే తనకు తెలిపితే పరిష్కరిస్తానని ప్రజలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీ. ఆర్. ఎస్ పార్టీ,మండల అధ్యక్షులు క్రిష్ణ రెడ్డి ,ఏం పీ పీ, ప్రితం రెడ్డి ,ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక -ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సిఐటియు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం) జిల్లాలో గత సంవత్సర లో ఆగస్టు సోమవారం ఖానాపూర్ సిడిపిఓ అవినీతి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు, అదే సిడిపిఓ కు మన జిల్లాలోనే మళ్లీ వేరే స్థానంలో పోస్టింగ్ ఇవ్వడం కోసం ప్రయత్నం జరుగుతున్నాయి, వెంటనే ఆపాలి కలెక్టర్ కార్మికుల, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ న పైన వినతిపత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ స్పందించి ఐ సి డి ఎస్ కమిషనర్ కి లేఖ రాశాము, ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వివిధ రూపంలో ఐసిడిఎస్ లో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై పత్రికలలో ప్రస్తుతం వస్తున్నాయి, ఖానాపూర్ సిడిపిఓ పై అంగన్వాడి టీచర్ రాణి సిఐటియు యూనియన్ గా మేము కలిసి అంగన్వాడి టీచర్ల నుంచి డబ్బులు వసూలు చేసే దానిపైన, గతంలో ఆందోళన చేసి వినతిపత్రం ఇచ్చాం. ప్రభుత్వ బి డబ్ల్యు ఓ అధికారులు విచారణ జరిపారు చర్యలు తీసుకుంటున్నామని కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు జరిగిన అవినీతిపై విచారణ నేటికి బయట పెట్టలేదు, వెంటనే చర్యలు



తీసుకోవాలి, అదేవిధంగా ఖానాపూర్ సిడిపిఓ కు మన జిల్లాలో మళ్లీ పోస్టింగ్ ఇవ్వడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని మాకు సమాచారం ఉంది, వెంటనే ఆమెపై చట్టరీత్యా చర్యలు తీసుకొనివా లని సిఐటియు నిర్మల్ జిల్లా కమిటీగా విజ్ఞప్తి చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గంగామణి, జిల్లా సహాయ కార్యదర్శి అనురాధ,కమల తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక నిఘా

**- ఎస్సై గుండేటి రాజవర్ధన్**

జన్నారం, మే 26, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలంలో నకిలీ విత్తనాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై గుండేటి రాజవర్ధన్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విత్తన విక్రయదారులు నాణ్యమైన విత్తనాలనే రైతులకు విక్రయించాలన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి అన్ని విత్తన విక్రయ కేంద్రాల్లో తనిఖీలు చేపడుతామన్నారు.




# సిద్ధమవుతున్న రైతంగం...

**- తొలకరి వానతో పొలం బాట పట్టిన రైతులు**
**- ముందుగానే పలకరించిన రుతు పవనలు**
**- ఇప్పుడే తొందరపడవద్దని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు**

తలమడుగు మే 26 ( నిజం చెపుతాం ప్రతినిధి ): రాష్ట్రము లో ముందస్తుగా రుతుపవనాలు ప్రవేశించడంతో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి దీంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు తొలకరి పలకరించడంతో రైతన్నలు మురిసిపోతున్నారు కొన్ని రోజుల నుండి వాతావరణం మేఘవృతమైన ఒక్క సారిగా చల్లబడింది తలమడుగు మండల కేంద్రంతో పాటు చుట్టూ పక్కల గల పలు ప్రాంతాల్లో వర్షపాతం రికార్డు స్థాయిలో నమోదు అయ్యాయి కురిసిన వర్షంతో వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం అవుతున్నారు దుక్కులు దున్నుకొని విత్తనాలు విత్తేందుకు సిద్ధమయ్యారు రోహిణి కార్తె వచ్చినందున ఆరుతడి పంటల సాగుకు దుక్కులు దున్నుకునే అవకాశం ఏర్పడిందని అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు అయితే ఈ సంవత్సరము అంచనాల కంటే ముందుగానే పలకరించియి రుతు పవనలు గత 16 సంవత్సరాలలో ఇదే తొలిసారి గత ఏడాది జూన్లో వచ్చిన రుతు పవనాలు ఈ సరి మాత్రం వారం రోజుల ముందు గానే వచ్చాయి దింతో జూన్ మాసం లో విస్తరంగా వర్షాలు పడుతాయని రైతులు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు ఎరువులు విత్తనాల కొనుగోలులో రైతుల బిజీబిజీ అయ్యారు ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసేందుకు జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాల దగ్గర బారులు తీరుతున్నారు అయితే రైతులు మాత్రం తొందర పడవద్దని విత్తనాలు విత్తెందుంకు ఇంకా సమయం ఉందని భూమిలో



పూర్తిస్తాయి వర్షపాతం వచ్చాకే విత్తనాలు వేసుకోవాలని వ్యవసాయ అధికారులు తెలిపారు

**- ప్రమోద్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారి**

రైతులు ఎవ్వరు తొందరపడవద్దు రుతు పవనాలు ఇప్పుడు మొదలు అయ్యాయి ఇంకా పూర్తి స్థాయిలో వర్షం పడలేదు రైతులు విత్తనాలను ఇప్పుడు విత్తుకోవద్దు భూమి లోపల గల వేడి ఇంకా పూర్తి స్థాయిలో తగ్గలేదు పంట భూములు పూర్తి గా చల్లాబడ్డ తరువాతే విత్తనాలు వేసుకోవాలి పంట వెయ్యాయాడనికి ఇంకా చాలా సమయం ఉన్నందున రైతులు ముందుగా పంట పొలాలలో దుక్కులు లోతుగా దున్నుకోవాలి అవసరం అయినా పనులు పూర్తి చేసుకోవాలి అలాగే రైతులు విత్తనాలు తీసుకునేటప్పుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగిన వ్యాపారుల నుండే కొనుగోలు చెయ్యాలి అదే సమయం లో తీసుకున్న వాటికీ రసీదు తీసుకోని వాటిని పంట కాలం అయ్యే వరకు జాగ్రత్త తమ వద్ద ఉంచుకోవాలి ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులు ను సంప్రదించండి

# ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు !!

జన్నారం, మే 26, (నిజం చెపుతాం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నారని జన్నారం మండలంలోని తపాలపూర్ జడ్పీ పాఠశాల హెచ్ఎం మురళీధర్ అన్నారు. సోమవారం ఆ పాఠశాలలో సెర్ప్ ఆధ్వర్యంలో గ్రామస్థులు , తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. క్రమశిక్షణకు ప్రభుత్వ



పాఠశాలలు మారుపేరని అన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

జన్నారం, మే26, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం బిసి సంఘం తరపున నేడు మండల నాయకులు అందరూ కలిసి ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ రాం మోహన్ కు వినతి పత్రం అందజేయడం జరిగినది. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా తెలంగాణ రాష్ట్రంలో చట్ట సభల్లో విద్యా ఉద్యోగాల్లో ప్రమోషన్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ వినతి పత్రమును జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, జన్నారం మండల అధ్యక్షుడు గూడ అశోక్, బాదంపెల్లి మాజీ ఎం పీ టీ సీ కాసెట్టి లక్ష్మణ్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, చీర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# లోకేశ్వరంలో కొమరం భీం విగ్రహ ప్రతిష్టపనకు మంత్రి సీతక్క రాక

లోకేశ్వరం, మే 26( నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వరం మండల కేంద్రంలో రేపు అనగా తేదీ 27-05-2025 మంగళవారం రోజున కొమరం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి సీతక్క రానున్నారు. సీతక్క తో పాటు మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఖానాపూర్ ఎమ్మెల్లే వెడ్మ బొజ్జు హాజరు కానున్నారు. కావున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కాంగ్రెస్ నాయకులు మరియు ఆది వాసి నాయక్ పోడ్ సంఘము సభ్యులు కోరారు.



# ఈ నెల 31 న హలో మాదిగ ఛలో వరంగల్

**- పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండి ...**

**- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

అదిలాబాద్ మే26,( నిజం చెపుతాం) భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న గౌ. పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారికి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జిల్లావ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఈ రోజు జిల్లా కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి మడిపల్లి మనోజ్ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆరెల్లి మల్లేష్ మాదిగ హాజరై మాట్లాడారు.అదే రోజున వరంగల్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశములో పాల్గొన్నవారు ... ఎమ్మార్పీఎస్ మొదటి తరం సీనియర్ నాయకులు అడ్వకేట్ సందూరి వినయ్ సాగర్, ఇండ్ల ఎల్లన్న మాదిగ, ఆర్టీసీ రిటైర్డ్ సీనియర్ నాయకులు ఆరెపల్లి గణేష్ మాదిగ,ఎం ఈ ఎఫ్ నాయకులు గుర్రాల ఆశన్న మాదిగ ,కొల్లూరి కృష్ణ మాదిగ పసుల వేణు మాదిగ ,కడదారపు భూమన్న మాదిగ అడ్డికి సునీల్ మాదిగ ,ఎం ఎస్ ఎఫ్ నాయకులు చిప్పకుర్తి అఖిల్, పుల్లూరి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.




# ముత్తాపురం లో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలు, మంత్రి పొంగులేటి చేస్తున్న అభివృద్ధి చూసి ఫార్టీలోకి**

పాలేరు, మే 26 ( నిజం చెపుతాం న్యూస్ )తేదీ. 26-05-25 న నేలకొండపల్లి మండలం ముత్తాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి 30 కుటుంబాల వారు నెలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వస్తున్న వారికి వెన్నపూసల సీతారాములు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద లోన్లు లాంటి అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని, వారికి ఎలాంటి ఆపద వచ్చినా కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటదని ఆయన తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ శాఖమూరి రమేష్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు , బొడ్డు బొందయ్య, నెలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొలినేని వెంకన్న, బెల్లం వాసు, గుడిమెట్ల మధు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు పోలీస్ స్టేషన్ నుండి బదిలీ అయిన జి. హరీష్‌కు ఘన వీడ్కోలు

**- డి.ఎస్.పి రవీందర్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ విశేష సేవలందించిన పోలీస్ అధికారికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు బదిలీ అయిన జి. హరీష్ ను మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఉదయం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ వి. రవీంద్ర రెడ్డి, సీఐ వెంకటేశ్వరరావు, డీఎస్పీ ఆఫీసు సిబ్బంది లోని సామల వెంకటేశ్వర్లు (హెడ్ కానిస్టేబుల్), రాజ్ కుమార్ (కానిస్టేబుల్), వేణు (కానిస్టేబుల్), శంకర్ (హోంగార్డు) తదితరులు పాల్గొని హరీష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.హరీష్ నిబద్ధత, వినయవంతమైన ప్రవర్తన, విధి పట్ల అత్యంత కట్టుబాటును ఈ సందర్భంగా అధికారులు ప్రశంసించారు. కొత్త స్థానంలో మరింత ఉన్నతిని సాధించాలని ఆకాంక్షించారు.



# విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

**- దేశ చరిత్రలోనే ఓ రికార్డు**

**- ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది**

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

పాలేరు, మే 26 ( నిజం చెపుతాం న్యూస్ )విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో ఎన్పీడీసీఎల్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు తో పాటు విద్యుత్ శాఖలో నరేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు. ప్రమాద బీమా మరియు కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు , మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# ముత్తాపురంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**- ఇది పేదల ప్రభుత్వం, ప్రతి ఒక్కరూ సంతోషం గా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

పాలేరు, మే 26 ( నిజం చెపుతాం న్యూస్) నేలకొండపల్లి మండలం ముత్తాపురం లో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నో ఏళ్ళుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేద ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో మాటలు చెప్పింది తప్ప చేసింది శూన్యం అని ఆయన విమర్శించారు. మొదటి విడతలో స్థలం ఉన్న వారికి ఇళ్లను కేటాయించారని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్ళు గా ఎదురు చూస్తున్న సొంతింటి కల నెరవేరడం తో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులు ప్రభుత్వనికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, గ్రామ నాయకులు బొలినేని వెంకన్న, బెల్లం వాసు, గుడిమెట్ల మధు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు... కేటాయించాలి..

**-గ్రామ కమిటీ ఎంపిక చేసిన లిస్టుని పంచాయితీ బోర్డులో పెట్టాలి...**

**-గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టుని రీసర్వే చేయాలి..**

**- బీఎస్పీ మండల అధ్యక్షులు.. కొండ చరణ్**

చర్ల మే26( నిజం చెపుతాం)చర్ల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిజమైన అర్హులకు మొదటి లిస్టులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బీఎస్పీ ఆధ్వర్యంలో అర్హులు సోమవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలో గ్రామ కమిటీలు ఎంపిక చేసిన ఇందిరమ్మ లిస్టు లో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని తెలిపారు మూడో లిస్టులో చేర్చవలసిన పేర్లను రాజకీయ కుట్రలో భాగంగా మొదటి లిస్టులోనే చేర్చారని విమర్శించారు ప్రభుత్వం యొక్క లక్ష్యాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అపహస్యం చేస్తుందని విమర్శించారు నిరుపేదలకు మొదటి దశలో ఇల్లు దక్కాలని ఒకపక్క ప్రభుత్వం చెబుతుంటే చర్ల మండలంలో మాత్రం ఆ ప్రభుత్వం యొక్క లక్ష్యానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడుస్తున్నారని అన్నారు గ్రామ కమిటీలు ఎంపిక చేసిన లిస్టు ని మండలంలోని ఉన్నత అధికారులు రీ సర్వే నిర్వహించాలని కోరారు ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులో అర్హత లేని వారిని గుర్తించి వారి పేర్లు రద్దుచేసి నిజమైన లబ్ధిదారులను ఆ లిస్టులో చేర్చాలని తద్వారా నిరుపేదలకు న్యాయం చేయాలని అన్నారు తక్షణమే అధికారులు ప్రస్తుతం ఎంపిక చేసిన లిస్టులను పంచాయతీ బోర్డులో పెట్టాలని డిమాండ్ చేశారు లేనియెడల నిజమైన అర్హులను గుర్తించి ఉద్యమిస్తామని తెలిపారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం అధికారికి ఎంపీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్ పార్టీచర్ల మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్ పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ పార్టీ కోశాధికారి పంబి కుమారి మండలం పార్టీ ఈసీ నెంబర్ గుర్రాల విజయ్ కుమార్, పార్టీ మండల ఈసీ నెంబర్ ఏకుల వెంకటేశ్వర్లు పార్టీ కుదునూరు సెక్టార్ అధ్యక్షులు వర్షిక త్రిమూర్తులు గొంపల్లి సెక్టార్ కార్యదర్శి పున్నారావు పార్టీ నాయకులు రాజు శాంత వీరేంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# పురుగు మందుల షాపుల్లో తనిఖీలు

**- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన షాపుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే**

**- కాక షాపులను సీజ్ చేస్తాం - మండల వ్యవసాయశాఖ అధికారి సరిత**

పాలేరు, మే 26 ( నిజం చెపుతాం న్యూస్ )ముదిగొండ మండల కేంద్రంలోని పురుగుమందులు, ఎరువుల గోడౌన్లు, పత్తి విత్తనాలు షాపుల్లో టాస్క్ ఫోర్స్ వ్యవసాయశాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం పురుగుమందుల షాపులను తనిఖీ చేసి ఆ షాపులలో బిల్ బుక్స్, రిజిస్టర్స్, ఈపాస్ మిషన్లను, స్టాకులను పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో అధికంగా రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేస్తారని, వారికి నాణ్యమైన విత్తనాలు,మందులు అందించాలన్న ఉద్దేశంతో పురుగు మందుల షాపులను టాస్క్ ఫోర్స్ ఎస్ఐ అనంత రాములు, మండల వ్యవసాయ శాఖ అధికారి సరిత తనిఖీ చేశామన్నారు. అనంతరం విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల వ్యాపారులు ఎవరూ నకిలీ సరుకులు అమ్మరాదని, ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే అమ్మకాలు జరపాలన్నారు కల్తీ లేని ఎరువులను,పురుగు మందులు అమ్మాలని, కాలపరిమితి ముగిసిన పురుగు మందులు, నిషేధిత మందులు అమ్మరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన షాపుల యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక షాపులను సీజ్ చేస్తామన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు గుర్తించినట్లైతే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సరిత, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.



# నూతన తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మే 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులుమణుగూరు మండలం నూతన భాద్యతలు స్వీకరించిన తహసీల్దార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల గుచ్చం తో స్వాగతం పలికి, శాలువాతో ఘనంగా సన్మానం చెయ్యడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ, గతంలో మండల పరిధిలో ఉన్న పెండింగ్ సమస్యలను నూతన తహసీల్దార్ కి వివరించారు. అట్టి సమస్య లకు పరిష్కారం చూపాలి ఈ సందర్భంగా తెలియజేసారు .అలాగే ఏజెన్సీ ఏరియా అయినా మణుగూరు మండలంలో ఆదివాసీ లకు రక్షణ కవచం గా ఉన్న 1/70 చట్టం, పిసా చట్టం,అమలుకు నోచుకోవడం లేదు అని, 1/70 చట్టాన్ని పిసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి, ఆదివాసీ చట్టాలను కాపాడాలి అని అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు అక్రమణ కు గురి కాకుండా కాపాడాలి అని ఇప్పటి వరుకు అక్రమణకు గురి అయినా ప్రభుత్వం భూములు తిరిగి రెవిన్యూ శాఖ వారు స్వాధీనం చేసుకోవాలి, ప్రభుత్వం భూములుకు రక్షణ కలిపించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ద్వారా నూతన



తహసీల్దార్ కీ వినతి పత్రం తో కోరినారు.ఈ కార్యక్రమం లో స్థానిక రాష్టకార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు స్థానిక జిల్లా నాయకులు వాగుబోయిన శ్రీను, మణుగూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి తూర్రం రవి కుమార్, మణుగూరు మండలం అధ్యక్షులు సోలం హరి శంకర్, ప్రధాన కార్య దర్శి మడి రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే (నిజం చెపుతాం)26 వనపర్తి పట్టణం 22వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన మహేశ్వరమ్మ కుమారుడు భరత్ కుమార్ ఇటీవల మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి వారి ఇంటి దగ్గరికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం ఇవ్వడం జరిగింది వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాజీ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బైక్ ప్రమాదంలో గాయాలైన శివకు ఆర్థిక సహాయం

మాడ్గుల మే 26 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన కొప్పుల శివ ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడిహౌతలకి తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బిఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొప్పుల శివ కుమార్ గౌడ్హౌపరామర్శించారు. ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వై ఎస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు



తెలియజేయగా ఆయన 10వేలు అర్థిక సహాయం అందజేసినట్లు కొప్పుల శివకుమార్ గౌడ్ చెప్పారు.సుద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు కొప్పుల శివ కుమార్ గౌడ్ 5వేలు,పందుల మహేష్ 5వేలు,కొప్పుల శ్రీరాములు గౌడ్ 5వేలు, కొప్పుల మహేష్ 3వేలు,శివ కుటుంబ సభ్యులకు అందజేయగా పందుల సురేష్.కొప్పుల మల్లేష్హౌతదితరులు శివను పరామర్శించారు.హౌ

# బాధిత కుటుంబానికి భరోసా...

**- శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం)వనపర్తి పట్టణంలోని నర్సింగయ్య పల్లికి చెందిన హేమలత, గణేష్ అనే ఇద్దరు పిల్లలు నిన్నటి రోజున నర్సింగయ్య పల్లి కుంటలో పడి ఇద్దరు మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి నర్సింగాయపల్లిలోని వారి ఇంటి దగ్గరకు వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది చిన్న వయసులోనే ఇద్దరు పిల్లలు చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని అన్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం ఇవ్వడం జరిగింది చిన్నపిల్లలను స్కూలుకు తప్ప ఎక్కడ పంపియకుండా జాగ్రత్త వహించాలని ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే తల్లిదండ్రులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి



నియోజకవర్గం సమన్వయకర్త స్థానిక నాయకులు బొంబాయి మన్నెంకొండ మాజీ కౌన్సిలర్ పరశురాం మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**- పూరి గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..**

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి..**

మాడ్గుల మే 26 (నిజం చెపు తాం):ఇర్విన్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారత్యంలో పూరి గుడిసెలు లేని గ్రామంగా తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారుల సూచనలు పాటిస్తూ నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన 39 మంది లబ్ధిదారులకు మండల ఇన్ చార్జి అభివృద్ధి అధికారి వేజన్న తో కలిసి ఆయన మంజూరు



పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గాదేమోని యాదయ్య గౌడ్,ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం,సూదిని వేణుగోపాల్ రెడ్డి,వెంకటయ్య గౌడ్,దళపతి గౌడ్, సయ్యద్ మీర్,బొడ్డు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, ఇందిర ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పావని ఆత్మహత్యకు కారకుడైన రాఘవేందర్ యాదవ్ ను వెంటనే అరెస్టు చేయాలి

పెద్దమందడి రిపోర్టర్ మే 26 ( నిజం చెపుతాం)వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం అచ్యుతఃపురం గ్రామానికి చెందిన సంతోష %ఒ/శీ% రంగగళ్ళ వెంకటయ్య లకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు. రెండవ కూతురు పావని కొత్తకోట ఎస్సీ హాస్టల్లో ఉండి 10వ తరగతి రాసి మొన్ననే వేసవి సెలవులు కావడంతో అమ్మమ వాళ్ల ఊరు జగతిపల్లి లో ఉంటుంది. అదే గ్రామానికి చెందిన మదిగట్ల కొండయ్య తిరుపతమ్మల కొడుకు రాఘవేందర్ యాదవ్ తేదీ: 17-04-2025 రోజున 9381479153 అనే నెంబర్ నుంచి అమ్మాయి పావని కి అనేకసార్లు ఫోన్ చేసినట్లు కాల్ రికార్డింగ్ లో తేలింది. ఏలాంటి ఇబ్బందులు లేని మా అమ్మాయి ఆకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకుని చనిపోవడం తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఆశ్చర్యం వేసింది. రాఘవేందర్ యాదవ్ నుండి మా కూతురుకు ఫోన్ కు కాల్స్ ఎందుకు చేశాడు. వాళ్ళిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు కానీ ఆ తర్వాతనే మా అమ్మాయి చనిపోయింది. కనుక మా అమ్మాయి చావుకు కారమైన నిందితుడు రాఘవేందర్ యాదవ్ ను వెంటనే అరెస్టు చేసి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని పావని తల్లి రంగగళ్ళ సంతోష కొత్తకోట




సిఐ గారిని కలిసి వివరాలు తెలియజేశారు. సీఐ గారిని కలిసిన వారిలోకుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, వనపర్తి జిల్లా కన్వీనర్ ఈ గోవిందు, సావిత్రి బాయి పూలే మహిళ సంఘము రాష్ట ప్రధాన కార్యదర్శి, చైతన్య బారతి, బలిశ్వరమ్మా రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడామైదానంగా ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు

మాడ్గుల మే 26 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన యువకులు క్రీడా మైదానంగా ఏర్పాటు చేసుకోగా అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యంగా ట్రాక్టర్ తో దున్ని పంటపొలంగా మార్చారని గ్రామానికి చెందిన కట్ట



అంజయ్య,కట్ట జంగయ్యలు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు వారు చెప్పారు.ఈ భూమిని సంబంధిత అధికారులు దౌర్జన్యంగా పంటపొలంగా మార్చిన వ్యక్తిపై చట్టపరమైన చర్య తీసుకుని గ్రామ యువకులకు క్రీడా మైదానంగా వినియోగించుకునే విధంగా హక్కులు కల్పించాలని వారిచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నట్టు వారు చెప్పారు.

# నేరచరిత్ర కలిగిన వారిపై పోలీసుల ప్రత్యేక నిఘా

**- మంచి నడవడికతో సమాజంలో గౌరవం పొందాలి**

**- జీవితంలో తప్పులను సరిదిద్దుకొని సమాజానికి మేలు చేయాలి**

**- రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేస్తాం**



**- జిల్లాలో రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం)సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్లలోని నేర చరిత్ర కలిగిన 85 మంది రౌడీషీటర్లు మరియు 75 మంది సస్పెక్ట్ షీటర్లతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకొని మంచి నడవడికతో బ్రతకాలని పలు సూచనలు చేశారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ సాధారణ ప్రజా జీవనానికి ఇబ్బంది సృష్టిస్తే అలాంటి వారిపై, శ రౌడీ షీట్లు సస్పెక్ట్ షీట్లు పోలీస్టేషన్లో



రికార్డుల్లో నేరచరిత్రను తెరుస్తామని, అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో సత్ప్రవర్తన కలిగి ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గొనకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న వివిధ పోలీస్టేషన్లలో నేరచరిత కలిగిన రౌడీ షీటర్లను,సస్పెక్ట్ షీటర్లను గుర్తించి వారిపై పోలీసుఅధికారులు కసరత్తు చేసి పోలీసు రికార్డులలో నేరచరిత్రను తొలగించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు భవిష్యత్తులో నేర చరిత్ర ఉన్నా వ్యక్తులు ఎలాంటి నేరాలకు పాల్పడకుండాతమ కుటుంబ సభ్యులతో ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు.అలాగే ఏదైనా,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని అన్నారు ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ సీఐ, రవిపాల్,సీసీఎస్ ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం)సోమవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, మున్సిపల్ కమిషనర్ తో సమావేశం ఏర్పాటు చేశారు.పట్టణంలో అన్ని సదుపాయాలతో అధునాతనంగా సమీకృత మార్కెట్ నిర్మించడం జరిగింది. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ లో 32 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంక్, ఒక సూపర్ మార్కెట్ పెట్టుకోడానికి అవకాశం కలదు.మొదటి అంతస్తులో 49 కమర్షియల్ షాపులు, ఒక బ్యాంకెట్ హాల్ పెట్టుకోడానికి నిర్మాణం జరిగింది. వీటితో పాటు విద్యుత్, తాగు నీరు, మరుగుదొడ్లు వంటి అన్ని సదుపాయాలతో దాదాపు 80 మంది కూరగాయల వ్యాపారులు కురుగాయలు అమ్ముకోవడానికి 6 ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయడం జరిగింది. చికెన్, మటన్ అమ్ముకునే వారికి 13 షాపులు ఏర్పాటు చేయడం జరిగింది.వీటన్నింటికి టెండర్ ద్వారా షాపులు, బ్యాంక్, సూపర్ మార్కెట్ తదితర వ్యాపారస్తులకు కేటాయించి సమీకృత మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులకు ప్లాట్ ఫారం లు ఉచితంగా ఇవ్వడంతో పాటు విద్యుత్,తాగు నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని అందువల్ల ఇప్పుడు బయట రోడ్డు పై అమ్ముకుంటున్న కూరగాయల రైతులు సమీకృత మార్కెట్ లో కూర్చుని అమ్ముకునే విధంగా తరలించాలని ఆదేశించారు.వ్యాపారస్తులు కమర్షియల్ షాపులు, బ్యాంకెట్ హాల్,సూపర్ మార్కెట్ పెట్టుకునే విధంగా ప్రకటన ద్వారా



ప్రచారం కల్పించాలని మార్కెటింగ్ అధికారిని సూచించారు.జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, డిప్యూటీ ఎల్దియం సాయి తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ ర్యాంకర్ ను సన్మానించిన కొమ్మగొని శ్రీనివాస్ గౌడ్

వెల్దండ (నిజం చెపుతాం )మే 26:వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండాకు చెందిన సివిల్ ర్యాంకర్ యశ్వంత్ ను కొమ్మగొని శ్రీనివాస్ గౌడ్,యాదయ్య శాలువాతో సత్కరించారు..యశ్వంత్ మొదటగా ఐపీఎస్ సాధించి తిరిగి మళ్లీ ఐఏఎస్ నిర్ణయించుకొని,సాధించటంతో మండల స్థాయిలో ఉన్న ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేశారు..మొదటి సారి మండల కేంద్రానికి రావడంతో యశ్వంత్ ను వారి స్వగృహం వద్ద సన్మానించి,తిరుపతి దేవస్థానం నుంచి తెచ్చిన ప్రసాదాన్ని అందజేశారు.



# నకిలీ విత్తనాలు అమ్మకుండా పకడ్బందీగా చర్యలు





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభవుతున్నందున రైతులు విత్తనాలు నాటేందుకు సమాయత్తం అవుతుంటారని, పొరపాటున నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు.అందువల్ల జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాలు, ప్యాకింగ్ చేయని,లేబుల్ లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని హెచ్చరించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలోని అన్ని విత్తనాలు అమ్మే షాపులు, డీలర్ షాపులను తనిఖీ చేసి ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉంటే కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు చాలా ఖరీదైనవి ఉండటం వల్ల నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్ లో గాని రైతులకు బ్రోకర్ల ద్వారా అమ్మే ప్రమాదం ఉందన్నారు. హ్యాషన్ హౌస్ ఆఫీసర్, మండల వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలు డీలర్ షాపులను తనిఖీ చేసి సీడ్ ప్యాకెట్ లను తనిఖీ చేయాలని, ప్యాకెట్ పై జి.ఈ.ఎ.సి రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని జి. ఈ. ఎ.సి నెంబర్ లేకున్నా, లూజ్ విత్తనాలు అమ్మకానికి పెట్టిన వెంటనే కేసు నమోదు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ కలిగిన డీలర్లు మాత్రమే విత్తనాలు అమ్మాలని ఇతరులు విత్తనాలు అమ్మడానికి వీలు లేదన్నారు. లైసెన్స్ లేని వారు విత్తనాలు అమ్మినా, నకిలీ విత్తనాలు అమ్మినా సీడ్ యాక్టు 1966, సీడ్ కంట్రోల్ ఆర్డర్ 1983, ఈ. పి యాక్టు 1986 ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాలో రైతులు వరి పంట మాత్రమే కాకుండా ఇతర వాణిజ్య పంటల సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరి సాగు చేసే రైతులు దొడ్డు రకం కాకుండా సన్న రకం మాత్రమే సాగు చెస్ విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు నకిలీ విత్తనాల పై అవగాహన కల్పించడమే కాకుండా పంట రైతులకు పంట మార్పిడి పై అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఏ.డి. ఎ చంద్ర శేఖర్, మున్నా, సి. ఐ లు, స్టేషన్ హౌజ్ ఆఫీసర్లు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం) సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, పిడి డిఆర్డిఓ ఉమాదేవితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, జిల్లా మంత్రి ద్వారా ఈ జిల్లాకు వచ్చే ఫిర్యాదులు,జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నేడు ప్రజావాణికి మొత్తం 55



ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ పోరాటాల బలోపేతానికి టియుసిఐ మహాసభలు

తొర్రూరు మే 26(నిజం చెప్పుతాం) పాలకులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలకు వివిధ వర్గాల కార్మిక వర్గాన్ని సిద్ధం చేయడానికి టియుసిఐ కృషి చేస్తుందని ఆ యూనియన్ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య అన్నారు. జూన్ 4న తొర్రూరు డివిజన్ కేంద్రంలో %బఎఱ% జిల్లా ప్రథమ మహాసభల కరపత్రాన్ని తొర్రూర్ బస్సు స్టాండ్ ఎదురుగా నేడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వర్గాల కార్మికులు కనీసం చైతన్యం లేకుండా వివిధ రకాలుగా శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. నూతన లేబర్ కోడ్స్ వల్ల కోట్లాదిమంది సంఘటిత,సంగటిత కార్మికులు హక్కులను పూర్తిగా కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ రాష్ట్ర%శీ% లో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలు తీసుకొస్తున్న పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు దోపిడి దారులకు అనుకుల విధానాలపై కార్మికుల చైతన్యపర్చటానికి జూన్ 4న తొర్రురు లో జిల్లా మహాసభలలో చర్చించనున్నామని అన్నారు. తగిన విధి విధానాలను రూపొందించనున్నామని అయన తెలిపారు. సుమారు15 రంగాలకు చెందిన కార్మికులు 16 మండలాల నుండి హాజరుకానున్నారని పుల్లయ్య తెలిపారు. ఈ మహాసభలలో



టీయుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం,రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. రామయ్య, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి బిళ్ళ కంటి సూర్యం తదితరులు ప్రసంగించనున్నారని తెలిపారు.. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా నాయకులు అర్వపల్లి వెంకన్న, తొర్రూర్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి ఉపాధ్యక్షులు మాచర్ల మురళి, గుగులోతు బాలు తోపాటు శ్రీరాములు శంకర్ వెంకన్న శేఖర్ సురేష్ రాము లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వార భాదితులకు బరోసా...





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 (నిజం చెపుతాం)ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో ఈ రోజు వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు యు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నేడు ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో

2,భూతగాదాల ఫిర్యాదులు

5,కుటుంబ తగదాల ఫిర్యాదులు

5, పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# రాయితీపై జీలుగు , జనుమ విత్తనాలు

గూడూరు ప్రతినిధి మే 26 నిజం చెబుతాం గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ ఆగ్రో రైతు సేవ కేంద్రం గాజులగట్టు ,ప్రాథామిక వ్యవసాయ సహకార సంఘం గూడూర్ మరియు ఆగ్రో సేవ కేంద్రం గూడూరు నందు సబ్సిడీపై జీలుగు విత్తనాలు లభిస్తున్నాయని తెలుపుతున్నాము . 30 కేజీల బస్తా రూపాయలు 2137/-. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు భూమి పాస్బుక్ జిరాక్స్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులును సంప్రదించాలని కోరారు



# వంటనూనెల పంట సాగును ప్రోత్సహించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**






ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 26 ( నిజం చెపుతాం)సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ 2024-25 నుండి 2030-2031 సమన్వయ సమాసం ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ తినదగిన నూనెలపై జాతీయ మిషన్ ద్వారా వేరు సెనగ (పల్లి) సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎకరాకు 8000 - 12000 రూపాయల వరకు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందని, దీనిని జిల్లాలోని అత్యధిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఇందుకోసం జిల్లాలో ఎఫ్ .పి. ఒ (రైతు ఉత్పత్తి సంస్థల) సహకారంతో వ్యాల్యూ చైన్ క్లస్టర్, బ్లాక్ లెవెల్ డెమోనిస్ట్రేషన్ లను ఏర్పాటు చేసి లక్ష్యం మేరకు రైతులు వేరు సెనగ సాగు చేసే విధంగా ప్రణాళికలు చేయాలని వ్యవసాయ అధికారులను సూచించారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్తగా విశిష్ట 1964 రకం వేరుసెనగ విత్తనాలను అందుబాటులోకి తెచ్చిందని, ఇది రైతులకు అధిక దిగుబడితో పాటు, లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు విశిష్ట విత్తనాలను సాగు చేసిన రైతుల పంట పొలాలకు రైతులను తీసుకెళ్లి చూపించాలని వ్యవసాయ అధికారులను సూచించారు. రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించి వేరుశనగ పంట సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు.ఈ సంవత్సరం వనపర్తి జిల్లాలో పెబ్బేర్, పెద్దమందడి,పానగల్ రైతు ఉత్పత్తి కమిటీలను ఎంపిక చేసి ఈ ప్రాంతంలో అత్యధికంగా రైతులను వేరు సెనగ పంట సాగు చేసే విధంగా ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ ఏ డి ఏ చంద్రశేఖర్ మున్నా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి ఎల్ డి ఎం.రైతు ఉత్పత్తి సంస్థల ప్రతినిధులు (ఎఫ్.పి. ఒ), మండల వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పైలెట్ల( డ్రైవర్స్ దినోత్సవం ) దినోత్సవం

**- ముఖ్య అధితిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ లక్ష్మణ్.**

ఏటూరునాగారం(ములుగు) మే26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఈఎమ్ఆర్ 108 అంబులెన్స్ డ్రైవర్లదినోత్సవాన్నిపురస్కరించుకొని కావున ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు 108 102 1962 మరియు పార్థివ వాహనాలకార్యనిర్వహణాధికారి మరిజ లక్ష్మణ్ కేక్ కట్ చేయించి పైలెట్ లందరికీ శుభాకాంక్షలుతెలియజేయడం జరిగినది ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి 108 మరియు అన్ని ప్రాజెక్టులలో పనిచేస్తు సేవలందిస్తున్నఉద్యోగులందరూ చాలా బ్రహ్మాండంగా పనిచేస్తున్నారు అని చెప్పి కొన్ని ఆడినారు ఇంకా ఉద్యోగస్తులు అందరూ డ్యూటీలో ఉన్నప్పుడు చాలా అప్రమత్తంగా ఉండి క్షతగాత్రులకు మెరుగైన సేవలు అందించాలని మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండి ప్రజలకు



సేవలు అందించాలని చెప్పి మాట్లాడడం జరిగినది . ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ తో పాటు సిబ్బంది లకావత్ బాలాజీ నాయక్ దేవేందర్ రావు అశోక్ రెడ్డి అనిల్ కోటిలింగం రాజు యాదవ్ నరేష్ చైతన్య సాగర్ స్వాతి తదితరులు పాల్గొనడం జరిగినది.

# ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

**- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

గార్ల, మే 26, నిజం న్యూస్: - ప్రజా సంక్షేమానికి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని, గార్ల సొసైటీ కార్యాలయం లో పచ్చి రొట్ట విత్తనాలు, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య, పాల్గొని, మాట్లాడుతూ, అధికారులతో కలిసి పంపిణీ చేసినారు. భవిష్యత్తులో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరలోనే నెరవేర్చుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని కోరం కనకయ్య తెలిపారు. వీటితోపాటు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల తహసిల్దార్ శారద, ఎండిఓ మంగమ్మ, గార్ల ఎస్సై రియాజ్ పాషా, ఏవో రామారావు, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం(ములుగు) మే26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లికాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు చనిపోయిన (1) బస రాములు మరియు,(2) దగ్గట్ల భాస్కర్ మరియు,(3) వావిలాల సంధ్యారాణి వారిల కుటుంబ సభ్యులను పరామర్శించి 15 వేల రూపాయలు దశ దిన కర్మ కు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి , కాకులమర్రి ప్రదీప్ రావు మాజీ గ్రంథాలయం సంస్థ చైర్మన్ పొరిక గోవింద నాయక్, టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కాకులమర్రి భాస్కర్ రావు, వావిలాల పోశయ్య, అంతటి నాగరాజు, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నర్సయ్య, వావిలాల ముత్తయ్య, జాడి బోజారావు, కాళ్ల రామకృష్ణ, దేపాక శ్రీరామ్,



కన్నెబోయిన రాజు యాదవ్, బట్టు రమేష్, ఎండి ఖలీల్, సమిరెడ్డి, వావిలాల కొమురయ్య, పర్వతాల ఎల్లయ్య, వావిలాల రామ్ నర్సయ్య, వావిలాల కిషోర్, బాస శరత్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేశాలపల్లి, కాకతీయకాలనీలో జై బాపూ, జై భీమ్, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**- ముఖ్య అతిథిగా పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**
**- రెండు కాలనీలల్లో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే..**




జయశంకర్ భూపాలపల్లి, (నిజం చెపుతాం) మే 26: భూపాలపల్లి మున్సిపాలిటీలోని 11, 15 వార్డులు వేశాలపల్లి, కాకతీయ కాలనీలల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. రెండు కాలనీలల్లో నాయకులతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. అదేవిధంగా, పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు ఉన్నారు.

# పుష్కరాలకు వెళ్లే భక్తులకు పన్నెండు రోజులు అన్నదానం చేయడం అభినందనీయం

**- మ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మే 26: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులకు దాతల సహకారంతో కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వరుసగా పన్నెండు రోజుల పాటు ఉచిత అన్నదానం చేయడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మధ్యాహ్నం కమలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఉచిత అన్నదాన శిబిరం వద్ద ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాళేశ్వరం పుష్కరాలకు వచ్చి వెళ్లే భక్తులకు పన్నెండు రోజులు అన్నదానం చేయడం అభినందనీయమని, ఈ అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన దాతలకు, సేవా కార్యక్రమాలు చేసిన ప్రతీ ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ సోలీస్ ఐకేర్ వారికి ఇతర దాతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా, వచ్చే ఏడాది మేడారం మహా జాతర జరిగినన్ని రోజులు కూడా ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు.

# మానుకోట పట్ట ణం సుందరీ కరణకు శంకుస్థాపన

**- ఎమ్మెల్యే, డాక్టర్, మురళి నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26,( నిజం చెబుతా%శీ% న్యూస్)మహబూబాబాద్ బినియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా ఎమ్మెల్యే డా౹౹ఎమురళీ నాయక్.మహబూబాబాద్మున్సిపాలిటీలో గల మూడుకోట్లు సీంటర్,ముత్యాలమ్మ గుడి సెంటర్ , కురవి ఫ్లైఓవర్ జంక్షన్లు సుందరికరణకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా౹౹ఎమురళీ నాయక్ వైస్సార్ వివేకానంద జంక్షన్లు పునః ఉద్ధరణ కు శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబాద్ పట్టణ అభివృద్ధికి సుమారు కోటి పది లక్షల రూపాయలతో పట్టణ ప్రగతి మున్సిపల్ నిధులు కింద మంజూరు చేయించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇచ్చాం. మానుకోట పట్టణాన్ని సుందర నగరంగా తీర్చేదిద్దడమే మన ప్రభుత్వ లక్ష్యం.అభివృద్ధి కీ సహకరించిన ప్రతి ఒకరికి ప్రతేక కుర్తింపు ఉంటుంది.అండర్ డ్రైనేజ్ పనులను,ఓ ఆర్ ఆర్, బైపాస్ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని అన్నారు.మానకోట నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అభివృద్ధిలో తోడై ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్స్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు, సిపిఐ ముఖ్య నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.





బయ్యారం:మే.26.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో గంధంపల్లి - కొత్తపేట పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పర్యటించారు.డిప్యుటీ సిఎమ్ మల్లు భట్టి విక్రమార్క బయ్యారం మండలంలో పర్యటించిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ కు ఇచ్చిన మాట ప్రకారం ఊరకుంట చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చడానికి తెలంగాణ ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతు ఈ సంవత్సరం రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు త్వరగా వచ్చే సూచన ఉన్నందున ట్యాంక్ బండ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్,సొసైటీ డైరెక్టర్ సీతారాం రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్,పుల్లూరి బాలరాజు,భూక్య సతీష్,నిమ్మగడ్డ శివ, అన్నపూర్ణ, దారం రఘుపతి, భగవాన్, పసుపులేటి సతీష్, అంకర్ల రాంబాబు, మురళి,శీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పైలట్ల దినోత్సవ వేడుకలు



కొత్తగూడ మండల రిపోర్టర్ మే 26 (నిజం న్యూస్) అంతర్జాతీయ పైలట్ల దినోత్సవ వేడుకలను సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని 108 కార్యాలయంలో జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ మాట్లాడుతూ పైలెట్లు అందరూ కూడా 24 గంటలు అందుబాటులో ఉంటూ క్షతగాత్రులను గోల్డెన్ అవర్లో హాస్పటల్ కు తీసుకువెళ్లడంలో ప్రధాన భూమికను పోషించాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలను చేశారు. అనంతరం రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న పలువురు పైలట్లను ఆయన ఘనంగా సన్మానించి వారిచే కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పైలట్లు చాపల శివప్రసాద్, బూర్గుల రమేష్, నెహ్రూ నాయక్, సతీష్, ప్రేమ్ చంద్, సంతోష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ విద్యాలయం ఎస్ఎస్సి రజితోత్సవం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26,( నిజం చెప్తాం న్యూస్) శ్రీ రామకృష్ణ విద్యాలయం 2000-01 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు స్థానిక ఆర్ సి కన్వెన్షన్ హాల్లో రజితోత్సవ ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ గుండోజు దేవేందర్ మాట్లాడుతూ. నాటి ఈ విద్యార్థులు ప్రస్తుతం పేరెంట్స్. నాటి విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులకు గౌరవం ఇచ్చారు. వారు మార్గదర్శకాలు గౌరవిస్తూ ముందుకు పోయారు. విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. కష్టం, సుఖం సమానంగా భావించారు. ఏ సమస్య అయినా వెరవకుండా ధైర్యంతో ఎదురుకొని నిలబడ్డారు. నిజంగా అది గర్వకరణం అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్నది ప్రమాదకరమైన పరిస్థితి. తల్లిదండ్రులు పిల్లలకు భయపడి వారికి జీవిత విషయంచెప్పలేకపోతున్నారు. ఇది శోచనీయం. విద్యార్థులకు గురువులు క్రమశిక్షణ, విద్యా నైపుణ్యాలు ఇవ్వలేక పోతున్నారు. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. క్షణికావేశంలో తిరిగి రాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. మీరైనా మీ పిల్లలకు అన్ని బంధాలు, స్నేహం, ధైర్యం, భవిష్యత్తు నిర్ణయాలు, సంస్కృతి, సాంప్రదాయాలు, మనోధైర్యం, విషయంపై పరిజ్ఞానం, దేశ భక్తి, పెద్దల పట్ల గౌరవం, తల్లిదండ్రులు గురువులను పూజించడం, నీతి కథలు, యోగా, మౌనం తదితర అంశాలపై అవగాహన కల్పించాలి. ప్రోత్సహించాలి, అభినందించాలని ఉద్బోధించారు.ఫకృద్దీన్ తాజ్ నాయకత్వం లో 2000-01 విద్యార్థులు తాజాగా శ్రీ రామకృష్ణ విద్యాలయం పునః పునః ప్రారంభం చేయడానికి ప్రయత్నాలు చేయడం శుభ సూచకం. అందుకోసం పూర్వ విద్యార్థులు, మాజీ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు సహకారం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పాఠశాల రిజిస్ట్రేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు పాఠశాల కొరకు పని చేస్తానని ప్రకటించారు. పాఠశాల మూలాలు నిలపాలి. గుండోజు విశ్వనాథం గారు నాటిన ఈ వృక్షం ఇంకా 100 సంవత్సరాలు సేవలు అందించే దిశగా శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు ముందుకు రావాలని ఆహ్వానించారు. తొలుత చనిపోయిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పహిల్వాన్ వీర యోధులకు నివాళులు అర్పించారు. చివరకు ఉపాధ్యాయులకు చాలువలు కప్పి, షీల్డ్ బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు మహేందర్, కృష్ణమాచారి, రాజేశ్వర్, అలీ, విద్యార్థులు ఫకృద్దీన్, బానోత్ సురేష్, కర్ణాకర్, బండి శ్రీనివాస్, అనిల్ కుమార్, వెంకన్న, హారిక, గుండోజు రాధిక, చైతన్య, అశోక్, జ్యోతిర్మయి, ప్రియాంక, శ్వేత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవులు ఆ రథ సారథులు...





**- ఘనంగా జరిగిన అంతర్జాతీయ పైలెట్స్ డే వేడుకలు**
**- ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న 108 సిబ్బంది**
**- సకాలంలో సేవలందిస్తూ బాధితులకు భరోసా**
**- కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 26(నిజం న్యూస్) 108.. అంబులెన్స్ సిబ్బంది ఆపత్కాలంలో అండగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నది. సకాలంలో స్పందిస్తూ బాధితులను హాస్పిటల్లకు చేర్చి ప్రాణాలు కాపాడుతున్నది. ఎంతటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొని సేవలందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నది. సోమవారం 108 పైలట్ డే వేడుకలను పైలట్ డే సందర్భంగా జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ జిల్లా కేంద్రం లో ఘనంగా నిర్వహించారు.అంబు లెన్సును సమర్థవంతంగా నడుపుతూ, ఘటనా స్థలానికి క్షణాల్లో చేరుకొని బాధితులను హాస్పిటళ్లకు చేర్చడంలో పైలెట్లు కీలక పాత్ర పోషిస్తున్నారు అని వారు అన్నారు. 108 అంబులెన్స్కు ఒక కన్ను ఈఎంటీ అయితే, మరో కన్ను పైలెట్, వీరి సేవలను ఎంత కొనియాడినా తక్కువే. విమానాలు నడిపేవారిని పైలట్ అని పిలుస్తుండగా, అంబులెన్స్ డ్రైవర్లను సైతం పైలె ట్ గా పిలుస్తూ సముచిత గౌరవం కల్పిస్తున్నాం. ఘటనా స్థలం నుంచి హాస్పిటల్కు తీసుకెళ్లే సమయాన్ని గోల్డెన్ అవ ర్గా భావిస్తారు. ఎందుకుంటే ఈ సమయం చాలా విలు వైనది. ఈ సమయంలో పైలెట్ అప్రమత్తంగా లేకపో యినా.. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా.. భారీ మూల్యం తప్పదు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిత్యం వందలాది మంది బాధితులకు భరోసానిస్తూ ప్రత్యక్ష దైవాలుగా నిలు స్తున్నారు 108 పైలెట్లు.కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ..జక్కుల వీరన్న పైలట్ ప్రమాదమని తెలిసినా కొవిడ్ సమయంలో ప్రాణా లను పణంగా పెట్టి 108 సిబ్బంది సేవలందించాము. కొవిడ్ రోగులు, అనుమానితులను హాస్పిటళ్లకు చేర్చడం. ఐసొలేషన్ సెంటర్లకు తీసు కురావడం జరిగింది అన్నారు. కొవిడ్ పేషెంట్లను తీసుకొని హైదరాబాద్ వంటి పట్టణాలకు వెళ్లినప్పుడు పైలెట్తో పాటు ఈఎంటీ ఒక రోజంతా కుటుంబానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ సమయంలో పైలెట్లలో 60 శాతం మందికి కొవిడ్ సోకిన ప్పటికీ.. తిరిగి కోలుకొని సేవ లందించి ప్రశంసలు అందు కున్నారు.

# సరస్వతి పుష్కరాల కోసం భక్తులకు ఉచిత బస్




మహాదేవపూర్ (భూపాలపల్లి) మే 26 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతీ పుష్కరాలకోసం ఏర్పాటు చేసిన ఉచిత బస్సులు మంచి సేవలను అందించాయని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం లో బస్టాండ్ నుంచి పుష్కర ఘాట్ వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసారు. అదేవిధంగా కాళేశ్వరం చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి కూడా పుష్కరాలకు రాలేని భక్తుల కోసం మంత్రి శ్రీదర్ బాబు ఆధ్వర్యంలో ఉచిత బస్సులను ఏర్పాటు చేసారు. మండలంలోని సూరారం గ్రామంలో ఏర్పాటు చేసిన బస్సుల ద్వారా భక్తులు పుష్కర స్నానం ఆచరించడానికి బస్సులలో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు మడక ప్రతాప్ రెడ్డి, తులసి మహేష్, చల్ల చిన్నన్న, ములుకల్ల సాంబశివారెడ్డి, చల్ల మహేష్, రాజేశం, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 26,( నిజం చెప్తాం న్యూస్).ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశ నిర్దేశం చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

## - జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున.

కాకినాడ, మే 26 (నిజం ప్రతినిధి):అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గారి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలోని మీడియా ప్రతినిధులకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు సోమవారం వివేకనంద పార్కులో గల రెడ్ క్రాస్



యోగ కేంద్రంలో ఆయుష్ యోగ గురువు రమా పల్లవి నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున మాట్లాడుతూ జిల్లాలో మీడియా వారు వార్తలు కవర్ చేయడంలో వత్తిడి కి గురవుతుంటారని ఆ వత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి గారు మీడియా కు కల్పించిన ఈ సదవకాశాన్ని మీడియా వారు అందరూ వినియోగించుకుని తమ విది నిర్వహణలో ఎదురవుతున్న ఒత్తిడిని యోగ ద్వారా తగ్గించుకోవాలని ఆయన కోరారు. వారం రోజులపాటు ప్రతిరోజుకాకినాడ వివేకానంద పార్కులో గల రెడ్ క్రాస్ యోగ కేంద్రంలో ఉదయం 7:30 నుండి 8:30 వరకు మీడియా వారికి ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ తరగతులకు మీడియా వారు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.ఈ యోగా శిక్షణ కార్యక్రమం లో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి



## -జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.

కాకినాడ, మే 26 (నిజం ప్రతినిధి):సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మే 27వ తేదీ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ తెలియజేసిందని, ఈ నేపథ్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు , అన్ని మండలాల తహసిల్దార్ లు, ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అల్పపీడన ప్రభావంతో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉందని, పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించిన దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అన్ని మండలాలు డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సంబంధత శాఖల తుపాను ముందు తీసుకోవలసిన చర్యలు, తుపాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల తమ శాఖలు సమీక్షించుకొని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా , అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు , హౌసింగ్ పీడీ ఎన్ వి వి సత్యనారాయణ , సిపిఓ త్రినాథ్ , ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు మహా సంబరం - 2025 కార్యక్రమం విజయవంతం చేసుకుందాం

పసుమర్తి వనజ బాపట్ల( నిజం చెపుతాం )మహానాడు కార్యక్రమం మే నెల 27(మంగళ), 28(బుధ),29(గురు) వారాలలో కడపలో జరుగుతున్న సందర్భంగా మూడు రోజుల కార్యక్రమాలు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసుకుందాం అని పసుమర్తి వనజ తెలియజేశారు.వేదిక:- లికడప




సమీపంలోని సీకే దిన్నె మండలం, చెర్లోపల్లి, పబ్బాపురం గ్రామాల పరిధిలో జరుగుతుంది మీ పార్టీ సభ్యత్వ కార్డు ని తప్పక తీసుకొనిరాగలరు.వేదిక లొకేషన్ కోసం ఈ క్రింద ఉన్న లింకేయండి. %ట్టజూం://ఝజూం.ఖజూజూ.స్తశీశీ.స్త్రశ్రీ/6ఎనంఇూూ2నఇ ఎజఎఝ%8కావున బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సూచనల కు అనుగుణంగా, బాపట్ల నియోజకవర్గం నుంచి వేలాదిగా వచ్చి మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా పసుమర్తి చైతన్య వనజ ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఉగ్రవాదం, మతోన్మాదం నశించాలని సిపిఎం సమైక్యతా ర్యాలీ

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) మే 26: -ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా భారతీయులమే అంటూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ జిజిహెచ్ ఎదురుగా ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుండి ఇంద్రపాలెం వంతెన ఎదురుగా ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావులు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వమే భారతీయ విశిష్టత అని పేర్కొన్నారు. పెహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో దేశమంతా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడిందన్నారు. అయితే కేంద్ర పాలకులు మనదేశ సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టడం శోచనీయమన్నారు. బీజేపీ మంత్రులు, నాయకులు సైనిక అధికారుల పట్ల మాట్లాడుతున్న తీరు చాలా అభ్యంతరకరంగా ఉందన్నారు. పీఎం, ప్రభుత్వ పెద్దలు ఈ విషయంలో ఏమీ పట్టనట్టు వ్యవహరించడం సమంజసంగా లేదన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికులకు జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఉగ్రదాడిని ఆధారం చేసుకుని దేశంలో మతవిభజన తీసుకు రావాలని ప్రయత్నిస్తున్న స్వార్థపర శక్తులకు ప్రజలంతా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఏ మతమైనా, ఏ కులమైనా మనమంతా భారతీయులమే అనే స్ఫూర్తితో దేశ సమగ్రత, మతసామరస్యం కోసం ప్రతిఒక్కరూ నిలబడాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ ర్యాలీలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణలతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, చంద్రమళ్ళ పద్మ, కె వీరబాబు, సిహెచ్ విజయ్ కుమార్, జె శేషు, ఎస్. వాసు, శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, రవి,




భారతి, రాణి, పుష్ప, మంగతాయారు, కృష్ణవేణి, కుమారి, హుస్సేన్, వర్మ, అబ్బాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ...

## - అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ పేర్కొన్నారు.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మే 26:-ఈనెల 27, 28, 29 తేదీలలో కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోకోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పయనమయ్యారు. సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి 2 బస్సులు, 10 కార్లలో సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు మహానాడు సభకు బయలుదేరారు. ఈ వాహనాలను కటకంశెట్టి బాబి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆనాడు అన్న నందమూరి తారక రామారావు ప్రతిఒక్కరికీ “కూడు, గూడు, గుడ్డ” ఉండాలనే సంకల్పంతో పార్టీని ప్రారంభించడం జరిగిందని, నేడు




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో పార్టీని సమర్ధవంతంగా నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా కార్యచరణ రూపొందించడంతో పాటు భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్




డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కంజు నెహ్రు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి చలపతిరావు, ఏటుకూరి నాగమణి, ముమ్మిడి పుష్పలత, చోడిశెట్టి కృష్ణ, సవరపు సత్తిబాబు, మార్కండేయులు, ధవులూరు కృష్ణకాంత్, లోవరాజు, చిట్టిబాబు, కారుకొండ శ్రీనివాస్, గరికిన రమణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప మహానాడుకు బయలుదేరిన కాకినాడ సిటీ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మే 26 :- కడప జిల్లా సికె దిన్నె వద్ద ఈ నెల 27 28 29 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడుకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలతో కాకినాడ నుండి కడప మహానాడుకు తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి బస్సులను కార్లను ప్రారంభించారు.ఆ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పసుపు పండగ మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది కార్యకర్తలు తరలి వస్తున్నారని, 27 వ తేదిన రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలు పై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని, 28 వ తారీఖున తెలుగు వారందరి ఆరాధ్య దైవం, యుగపురుషుడు, మహనీయులు శ్రీ నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా మహానాడు నందు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని, 29 వ తేదిన సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారితో పాటు తుమ్మల రమేష్, ఎం ఏ తాజుద్దీన్, ఎస్.కె రహీమ్, కొల్లాభక్తుల అప్పారావు, ఏ వి డి మెంటారావ్, మల్లాడి గంగాధరం, బంగారు సత్యనారాయణ, మూగు రాజు, ఏరిపిల్లి రాము, ఓలేటి పాండురంగ, పొంగా బుజ్జి, బాలసాది రంగారావు, గుమ్మల్ల చిన్న, అంగాడి దుర్గారావు, పట్టా ధనలక్ష్మి, అమలకంటి బలరాం, కోడూరి పెద్ద, రెడ్డణం సత్తిబాబు, చింతపిల్లి తాతారావు, సయిద్ అలీ, తెప్పల రామలింగేశ్వర రావు,



పెదపూడి కుమార్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, వాసంశెట్టి చిట్టప్ప, పెరుమల్ల బలరాం, పాలిక నాని, తదితరులు తరలి వెళ్లారు.

# పచ్చదనానికి పరి”రక్షణ”...

## - మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్
## - వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

రాజమండ్రి జిల్లా రాజనగరం నిజం బ్యూరో (రామరాజు ) మే 26 :-ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పచ్చదనానికి పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జియోట్యాగింగ్ చేసిన మొక్కలు, వృక్షాలను వీసీ పరిశీలించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 96 ఎకరాల విస్తీరణంలో ప్రకృతికి నెలవుగా ఉండే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మొక్కలను, వృక్షాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని అన్నారు. మానవుల ఆరోగ్య పరిస్థితులను వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించినట్లు మొక్కలు, వృక్షాల పరిస్థితులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పర్యావేక్షిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ బోటనీ విభాగం సహకారంతో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేస్తూన్నామని చెప్పారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, చెట్లకు జియోట్యాగింగ్ చేసామని తెలిపారు. ప్రాంగణంలో మొత్తంలో ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయి, ఏ ఏ జాతుల జాతుల సంఖ్య ఎంత ఉంది, అరుదైన జాతుల వివరాలు ఇలా అనేక అంశాలు జియోట్యాగింగ్ ద్వారా తెలుస్తుందన్నారు. అంతరించిపోతున్న అడవి నాభి, గుమ్మడి తీగ మొక్క, మారేడు, తెల్ల తీగ, ఇరుగుడు చెట్టు, పొడపత్రి వంటి జాతులను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గుర్తించామన్నారు. 2022 రకాల మొక్కలను, చెట్లను బోటనీ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు జియో ట్యాగింగ్ చేసారని, వీటిలో 236 రకాలు ఉండగా 62 కుటుంబాలకు చెందిన 182 జాతుల మొక్కలు, చెట్లు గుర్తించామని చెప్పారు. జియో ట్యాగింగ్ ద్వారా చనిపోయినా, ఎవరైనా కొట్టివేసినా ఆ వివరాలు తెలుస్తాయని, వాటి స్థానంలో కొత్తవి నాటడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అన్ని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.



విశ్వవిద్యాలయాల్లో ఇంత పెద్ద స్థాయిలో మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసిన ఘనత ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికే దక్కుతుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దాలనే తన సంకల్పానికి సహకారం అందిస్తున్న వృక్ష శాస్త్ర విభాగానికి అభినందనలు తెలిపారు.

# పిఠాపురంలో 43 బైకులు సీజ్....

పిఠాపురం కాంసెన్సీ( నిజం రిపోర్టర్) ఏప్రిల్ 26 పిఠాపురంలో నిన్న రాత్రి 43 బైకులు సీజ్ చేసిన సిఐ శ్రీనివాస్ వివరాల్లోకి వెళితే కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల ప్రకారం నిన్న రాత్రి పిఠాపురంలో జగ్గయ్య చెరువు ప్రాంతంలో సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనకి నిర్వహించారు పత్రాలు సరిగా లేదు 43 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు ప్రతి ఒక్కరూ బండికి సంబంధిత పత్రాలు మరియు డ్రైవింగ్ లైసెన్స్ ఎలిమెంట్ తప్పనిసరిగా ఉండాలని అవి లేనియెడల కేసు కట్టి బండిని సీజ్ చేస్తామని రాత్రి సమయంలో కూడా రిక్కీ నిర్వహించి డ్రంక్ అండ్ చేస్తున్నవారు ఉపేక్షించమని సి ఐ శ్రీనివాస్ తెలియజేశారు



## మహానాడు ఏర్పాట్లు పరిశీలనలో పాల్గొన్న మంత్రివర్యులు కొలుసు పార్థసారధితో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే




బాపట్ల( నిజం చెపుతాం )కడపలో మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు,బాపట్ల ఇన్చార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి గారితో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పరిశీలించారు.ఈ నెల 27, 28, 29వ తేదీల్లో జరగనున్న మహానాడును విజయవంతంగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. రాష్ట్రం నలుమూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు, సంబంధిత అధికారులకు సూచించడంజరిగింది.

# కలెక్టర్ కార్యాలయానికి 432 అర్జీలు

కాకినాడ, మే 26 (నిజం ప్రతినిధి):ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్ వీ వీ. సత్యనారాయణ, సి పి ఓ త్రినాద్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, పెన్షన్లు , ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు , డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు చెందిన మొత్తం 432 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కాకినాడ జాయింట్ మాట్లాడుతూఅర్జీదారుల అర్జీలు పరిష్కరించేటప్పుడు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే ఎండార్స్ మెంట్ వెయ్యాలని ఆయన సూచించారు. అధికారులు పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. అర్జీదారుడు సంతృప్తి చెందని పక్షంలో మరల రీ ఓపెన్ చేస్తారని అలా ఎక్కువ దరఖాస్తులు రీ ఓపెన్ చేసిన శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు వారి యొక్క అర్జీలు %వీవవనశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ%(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి



యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జాయింట్ కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాంజ్ మెడల్ విజేతలుగా నిలిచిన రామచంద్రపురం యువకులు మహేష్,శ్రీ మనోజ్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా) (రామచంద్రపురం)మే 26.చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..నిజం చెపుతాం న్యూస్..అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో రామచంద్రపురం పట్టణానికి చెందిన ఇరువురు యువకులు సత్తా చాటారు. ఆదివారం అమలాపురంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో రామచంద్రపురం పట్టణానికి చెందిన కర్రి మహేష్ బెంచ్ ప్రెస్ 58కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్, అదేవిధంగా బళ్ళ శ్రీ మనోజ్ ఓవర్ ఆల్ పవర్ లిఫ్టింగ్ 74కేజీల విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన యువకులను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు. మహేష్,శ్రీ మనోజ్ భవిష్యత్తులో మరిన్ని ఘనవిజయాలు అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



# పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే తమ ధ్యేయమని స్పష్టీకరణ

మన సాయుధ బలగాలు బలంగా ఉన్నప్పుడే నిజమైన అభివృద్ధి చెందిన భారతదేశం సాధ్యమవుతుంది. ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉండాలి. ఆ దిశగా మేం పూర్తి అంకితభావంతో, దృఢ నిశ్చయంతో నిరంతరం పనిచేస్తున్నాం" అని ఆయన తెలిపారు.పహల్గామ్ ఘటనను ప్రస్తావిస్తూ, "మన సోదరీమణుల సిందూరాన్ని ఎవరైనా తుడిచివేయాలని చూస్తే, వారి అంతు చూస్తాం. అందుకే ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. ఇది మన భారతీయుల సంస్కృతి, మనోభావాలకు నిదర్శనం" అని మోదీ భావోద్వేగంతో ప్రసంగించారు. "మాతృభూమిని, మానవత్వాన్ని కాపాడేందుకు మా తపస్సు, త్యాగానికి ఈ ప్రాంతం నిదర్శనం. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో ఉగ్రవాదులు చేసిన దానికి భారత్ మౌనంగా ఉంటుందా? మోదీ మౌనంగా ఉంటాడా? ఆ ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు. అందుకే, దేశ ప్రజలు నాకు అప్పగించిన ప్రధాన సేవకుడి బాధ్యతను నేను నిర్వర్తించాను" అని ఆయన వివరించారు.పహల్గామ్లో 26 మంది మృతికి కారణమైన భయానక ఘటనను గుర్తుచేసుకుంటూ, "పిల్లల ముందే తండ్రులను కాల్చి చంపారు (పహల్గామ్లో). ఆ చిత్రాలు చూస్తే రక్తం మరిగిపోతుంది. ఉగ్రవాదులు 140 కోట్ల మంది భారతీయులను సవాలు చేశారు, అందుకే మీరు నాకు ప్రధానమంత్రిగా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తించాను... భద్రతా బలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాను. మన వీరులు దశాబ్దాలుగా ప్రపంచం చూడని విధంగా పనిచేశారు... మేం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించాం. వాటి ఉనికిని ధృవీకరించుకున్నాం. 22 నిమిషాల్లో వాళ్లను మట్టిలో కలిపేశాం" అని ప్రధాని మోదీ ఘాటుగా వ్యాఖ్యానించారు.

## జిల్లా లో ఉన్న ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

కాకినాడ, మే 26 (నిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ను %ష్ట్రజూం://ఎశీస్త్రుఅన్ష్రతీఖ.ఖజూ.స్త్రశీజ.ఱఅ/చ/ష్టశీఎవ/శ్రీఖబఅఎష్ట్రశీఅవ% లో చేసుకోవాలని తెలిపారు. %ఎశీస్త్రుఅన్ష్రతీఖ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% యాప్ లో ఎంటర్ అయ్యాక లాంచ్ అని వస్తుందని, లాంచ్ ని క్లిక్ చేస్తే లాగిన్, రిజిస్ట్రేషన్ వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూనికేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్ కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ సూచించారు.

## ముంబయిలో వాన బీభత్సం.. మెట్రో ట్రైన్ నుంచి దిగేందుకు భయపడిన ప్రయాణికులు!

ముంబై నగరంలో కురిసిన భారీ వర్షం జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. నగరంలోని పలు ప్రాంతాలు జలమయమవ్వగా, రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపింది. తాజాగా, ముంబై మెట్రోలోని ఆచార్య అత్రే చౌక్ స్టేషన్ నీట మునిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, ఆచార్య అత్రే చౌక్ మెట్రో స్టేషన్లోకి భారీగా వర్షపు నీరు చేరింది. స్టేషన్ మెట్లపై నుంచి నీరు జలపాతంలా ఉధృతంగా కిందికి ప్రవహిస్తున్న దృశ్యాలు అక్కడి పరిస్థితికి అద్దం పడుతున్నాయి. దీంతో స్టేషన్ ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోయి చెరువును తలపించింది. సంఘటనా స్థలం నుంచి అందిన విజువల్స్ లో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.మెట్ల మార్గం మొత్తం నీటితో నిండిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్టేషన్ లోపలికి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. మెట్రో ట్రైన్ నుంచి కిందికి దిగేందుకు ప్రయాణికులు భయపడిపోయిన పరిస్థితి కనిపించింది. ఈ ఆకస్మిక వరదతో మెట్రో సేవలకు అంతరాయం కలిగింది. అధికారులు నీటిని తొలగించే పనుల్లో నిమగ్నమయ్యారు. అయితే, ఒక్కసారిగా ఇంత పెద్ద మొత్తంలో నీరు స్టేషన్లోకి ఎలా చేరిందనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రతి వర్షాకాలంలో ముంబైలో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

## కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు.. ఢిల్లీలోనే రేవంత్‌రెడ్డి

తెలంగాణ కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై తుది నిర్ణయం తీసుకొనేందుకు అందుబాటులో ఉండాలంటూ అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్‌రెడ్డికి సమాచారం అందింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ హైదరాబాద్ తిరిగి చేరుకోవాల్సి ఉండగా, అధిష్ఠానం సూచన మేరకు హస్తినలోనే ఉండిపోయారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రేవంత్‌రెడ్డి నేడు భేటీ కానున్నారు.గత రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై కసరత్తు చేసినట్టు తెలిసింది. సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. అలాగే, ఎమ్మెల్యేల నుంచి తనకు వచ్చిన వినతులను వేణుగోపాల్ ముందు రేవంత్ పెట్టినట్టు సమాచారం. వీటన్నింటిపై చర్చించి ప్రాథమికంగా మరోసారి పేర్లను ఖరారు చేశారని, అయితే, వీటికి ఖర్గే, రాహుల్ ఆమోదం తప్పనిసరి కావడంతో వారితో భేటీ అయ్యాక మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటిస్తారని తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో పలువురు ఎమ్మెల్యేలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది.

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...

భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు.ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.

## మావోయిస్టుల మృతదేహాల కోసం ఐదు రోజులుగా బంధువుల ఎదురుచూపులు

ఛత్తీస్‌గఢ్‌లో గత వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన పలువురు మావోయిస్టుల మృతదేహాలను వారి బంధువులకు అప్పగించే విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో మృతుల కుటుంబ సభ్యులు రోజుల తరబడి తీవ్ర ఆవేదనతో నిరీక్షిస్తున్నారు. వరంగల్‌కు చెందిన బుర్రా రాకేష్ అలియాస్ వివేక్ మృతదేహం కోసం అతని బంధువులు ఐదు రోజులుగా ఎదురుచూస్తున్నా, ఇప్పటికీ వారికి మృతదేహాన్ని అప్పగించలేదు.మరోవైపు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు మృతదేహాన్ని శ్రీకాకుళం జిల్లాలోని ఆయన స్వగ్రామానికి తరలించేందుకు స్థానిక ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి అడ్డంకులు సృష్టిస్తున్నారని పౌరహక్కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.చిట్టిబాబు, చిలుకా చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ మేరకు వారు నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనితకు లేఖ రాశారు. ఛత్తీస్‌గఢ్ వెళ్లిన కేశవరావు సోదరుడిని ఎస్పీ బలవంతంగా వెనక్కి రప్పించి, వారిపై నిఘా పెట్టి, గృహ నిర్బంధం విధించారని వారు తమ లేఖలో పేర్కొన్నారు. కేశవరావు బంధువులు కోర్టును ఆశ్రయించడంతో, ఛత్తీస్‌గఢ్‌లోనే అంత్యక్రియలు నిర్వహించాలని కిందిస్థాయి పోలీసుల ద్వారా ఒత్తిడి చేస్తున్నారని వారు ఆరోపించారు.

## నైరుతి ఆగమనం.

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కేరళను తాకిన రుతుపవనాలు ముంబై, పుణె నగరాల్లో సోమవారం నాటికి భారీ వర్షాలకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.మహారాష్ట్ర, కర్ణాటకలో వర్ష బీభత్సం మహారాష్ట్రలోని రాయగడ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముంబై, థానే, పాల్ఘడ్ తదితర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముంబైలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ ఉదయం 8:15 గంటల సమయంలో ఐఎండీ విడుదల చేసిన సమాచారం ప్రకారం.. కేరళ, తీరప్రాంత మహారాష్ట్ర (ముంబై సహా), దక్షిణ ఝార ఓడ్, ఉత్తర ఉత్తరప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో రాబోయే మూడు గంటల్లో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## కేటీఆర్‌కు ఏసీబీ షాక్..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నోటీసులు జారీ చేశారు. గతంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణ నిమిత్తం ఈ నోటీసులు పంపించారు.ఫార్ములా ఈ కేసు దర్యాప్తులో భాగంగా కేటీఆర్‌ను విచారించాలని ఏసీబీ అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో, ఈ నెల 28వ తేదీన తమ ఎదుట విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసులో స్పష్టం చేశారు. అయితే, ప్రస్తుతం కేటీఆర్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం యూకే, అమెరికాలో ఉన్నారు.ఈ నేపథ్యంలో, ఏసీబీ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. తాను విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన వెంటనే విచారణకు హాజరవుతానని ఆయన ఏసీబీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వేధింపుల్లో భాగంగానే తనకు నోటీసులు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపునకు పాల్పడుతున్నారని అన్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చిందని, అందుకే ఆయన కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని తెలిపారు. నోటీసులపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు.